أُتْلُ مَآ أُوْحِيَ إِلَيْكَ مِنَ الْكِتٰبِ وَأَقِمِ الصَّلٰوةَ ۖ إِنَّ الصَّلٰوةَ تَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ ۗ وَلَذِكْرُ اللّٰهِ أَكْبَرُ ۗ وَاللّٰهُ يَعْلَمُ مَا تَصْنَعُوْنَ ﴿٤٥﴾

45. **[*]** (ఓ ప్రవక్తా!) నీపై దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారా అవతరింపజేయబడిన గ్రంథాన్ని చదివివినిపించు మరియు నమా'జ్‌ను స్థాపించు. నిశ్చయంగా, నమా'జ్ అసహ్యాకరమైన పనులనుండి మరియు అధర్మమైన పనులనుండి నిషేధిస్తుంది. మరియు అల్లాహ్ ధ్యానమే (అన్నిటికంటే) గొప్పది. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

وَلَا تُجَادِلُوْٓا أَهْلَ الْكِتٰبِ إِلَّا بِالَّتِيْ هِيَ أَحْسَنُ ۖ إِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ وَقُوْلُوْٓا اٰمَنَّا بِالَّذِيْٓ أُنْزِلَ إِلَيْنَا وَأُنْزِلَ إِلَيْكُمْ وَإِلٰهُنَا وَإِلٰهُكُمْ وَاحِدٌ وَّنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿٤٦﴾

46. (*) మరియు నీవు గ్రంథప్రజలతో - దుర్మార్గాన్ని అవలంబించినవారితో తప్ప - కేవలం ఉత్తమమైనరీతిలోనే వాదించు.[29] మరియు వారితో ఇలా అను: "మేము మా కొరకు అవతరింపజేయబడిన దానిని మరియు మీ కొరకు అవతరింపజేయబడిన దానిని విశ్వసించాము. మరియు మా ఆరాధ్య దేవుడు మరియు మీ ఆరాధ్య దేవుడు ఒక్కడే (అల్లాహ్). మరియు మేము ఆయనకే విధేయులమై (ముస్లింలమై) ఉన్నాము."

وَكَذٰلِكَ أَنْزَلْنَآ إِلَيْكَ الْكِتٰبَ ۗ فَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يُؤْمِنُوْنَ بِهٖ ۚ وَمِنْ هٰٓؤُلَآءِ مَنْ يُّؤْمِنُ بِهٖ ۗ وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَآ إِلَّا الْكٰفِرُوْنَ ﴿٤٧﴾

47. (ఓ ము'హమ్మద్!) ఈ విధంగా మేము నీపై ఈ గ్రంథాన్ని అవతరింపజేశాము. కావున మేము (ఇంతకు పూర్వం) గ్రంథాన్ని ఇచ్చిన వారిలో కొందరు దీనిని విశ్వసిస్తారు.[30] మరియు ఇతర ప్రజలలో నుండి కూడా కొందరు దీనిని విశ్వసిస్తారు.[31] మరియు మా సూచనలను సత్య తిరస్కారులు తప్ప, మరెవ్వరూ తిరస్కరించరు.[32]

---

29. చూడండి, **16:125.**
30. వీరు 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం మరియు ఇతరులు.
31. వీరు మక్కా ము్రికులలో నుండి కొందరు.
32. జిహాదున్: దీని అర్థానికి చూడండి, **31:32, 40:63** మరియు **41:28.**

وَمَا كُنْتَ تَتْلُوْا مِنْ قَبْلِهٖ مِنْ كِتٰبٍ وَّلَا تَخُطُّهٗ بِيَمِيْنِكَ اِذًا لَّارْتَابَ الْمُبْطِلُوْنَ ﴿٤٨﴾

48. మరియు (ఓ ము'హమ్మద్!) ఇంతకు పూర్వం నీవు ఏ గ్రంథాన్ని కూడా చదువగలిగే వాడవు కావు మరియు దేనిని కూడా నీ కుడిచేతితో వ్రాయగలిగేవాడవూ కావు.[33] అలా జరిగివుంటే ఈ అసత్యవాదులు తప్పక అనుమానానికి గురిఅయి ఉండేవారు.

بَلْ هُوَ اٰيٰتٌۢ بَيِّنٰتٌ فِيْ صُدُوْرِ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ ؕ وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَاۤ اِلَّا الظّٰلِمُوْنَ ﴿٤٩﴾

49. వాస్తవానికి ఇవి, స్పష్టమైన సూచనలు (ఖుర్ఆన్ ఆయాత్), జ్ఞాన మివ్వబడిన వారి హృదయాలలో (భద్రంగా) ఉంచబడ్డాయి. మరియు మా సూచనలను (ఆయాత్‌లను) దుర్మార్గులుతప్ప మరెవ్వరూ తిరస్కరించరు.

وَقَالُوْا لَوْلَاۤ اُنْزِلَ عَلَيْهِ اٰيٰتٌ مِّنْ رَّبِّهٖ ؕ قُلْ اِنَّمَا الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ ؕ وَاِنَّمَاۤ اَنَا نَذِيْرٌ مُّبِيْنٌ ﴿٥٠﴾

50. మరియు వారు ఇలా అంటారు: "ఇతనిప్రభువు తరఫునుండి ఇతని మీద అద్భుత సంకేతాలు ఎందుకు అవతరింప జేయబడలేదు?" వారితో ఇలా అను: "నిశ్చయంగా, అద్భుతసంకేతాలన్నీ అల్లాహ్ దగ్గరనే ఉన్నాయి.[34] మరియు నేను కేవలం స్పష్టంగాహెచ్చరిక చేసేవాడను మాత్రమే!"

اَوَلَمْ يَكْفِهِمْ اَنَّاۤ اَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ يُتْلٰى عَلَيْهِمْ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَرَحْمَةً وَّذِكْرٰى لِقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٥١﴾

51. ఏమీ? వాస్తవానికి మేము నీపై అవతరింపజేసిన ఈ గ్రంథం (ఖుర్ఆన్) వారికి వినిపించబడుతోంది కదా! ఇది వారికి చాలదా?[35] నిశ్చయంగా, ఇందులో విశ్వసించే ప్రజలకు కారుణ్యం మరియు హితబోధలున్నాయి.

---

33. చూడండి, 7:157, 158.

34. చూడండి, 6:109.

35. ఖుర్ఆన్, అల్లాహ్ (సు.తా.) అద్భుత సంకేతాలలో ఒకటి. అందుకే ఖుర్ఆన్‌లో అల్లాహ్ (సు.తా.) దాని వంటి ఒక్క సూరహ్‌నైనా రచించి తెమ్మని సత్యతిరస్కారులతో సవాలు చేశాడు. కాని వారు ఈ నాటికీ దానిని పూర్తిచేయలేక పోయారు. ఇంతకంటే మంచి అద్భుత సంకేతం ఇంకేంకావాలి? విశ్వసించనివారు ఎన్ని అద్భుతసంకేతాలు చూసినా విశ్వసించరు. ఉదాహరణకు: ఫిర్'ఔన్ మరియు అతని జాతివారు.

قُلْ كَفٰى بِاللّٰهِ بَيْنِيْ وَبَيْنَكُمْ شَهِيْدًا ۚ يَعْلَمُ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَالَّذِيْنَ اٰمَنُوْا بِالْبَاطِلِ وَكَفَرُوْا بِاللّٰهِ ۙ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿٥٢﴾

52. (ఓ ము'హమ్మద్!) వారితో ఇలా అను: "నాకూ మరియు మీకూ మధ్య సాక్షిగా అల్లాహ్‌యే చాలు! ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ ఉన్న సమస్తమూ ఆయనకు తెలుసు." మరియు ఎవరైతే, అసత్యాన్ని విశ్వసించి, అల్లాహ్‌ను తిరస్కరిస్తారో, అలాంటి వారే నష్టపడే వారు.

وَيَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ ۗ وَلَوْلَآ اَجَلٌ مُّسَمًّى لَّجَآءَهُمُ الْعَذَابُ ۗ وَلَيَاْتِيَنَّهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ﴿٥٣﴾

53. మరియు వారు (అవిశ్వాసులు) శిక్షను త్వరగా తీసుకురమ్మని నిన్ను కోరుతున్నారు.[36] మరియు దానికై ఒక గడువు (అల్లాహ్ తరఫునుండి) నిర్ణయింపబడి ఉండకపోతే! ఆ శిక్ష వారిపై ఎప్పుడో వచ్చిపడి ఉండేది. మరియు నిశ్చయంగా, అది వారికి తెలియకుండానే అకస్మాత్తుగా వచ్చి వారిమీద పడనున్నది!

يَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ ۗ وَاِنَّ جَهَنَّمَ لَمُحِيْطَةٌ ۢ بِالْكٰفِرِيْنَ ۙ ﴿٥٤﴾

54. వారు (అవిశ్వాసులు) శిక్షను త్వరగా తీసుకురమ్మని నిన్ను కోరుతున్నారు. మరియు నిశ్చయంగా, నరకాగ్ని సత్యతిరస్కారులను చుట్టుముట్టనున్నది.

يَوْمَ يَغْشٰىهُمُ الْعَذَابُ مِنْ فَوْقِهِمْ وَمِنْ تَحْتِ اَرْجُلِهِمْ وَيَقُوْلُ ذُوْقُوْا مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿٥٥﴾

55. ఆ రోజు, శిక్ష వారి పైనుండి మరియు వారి పాదాల క్రిందినుండి వారిని క్రమ్ము కున్నప్పుడు, వారితో ఇలా అనబడు తుంది: "మీరు చేస్తూ ఉండిన కర్మల ఫలితాన్ని చవిచూడండి."

يٰعِبَادِيَ الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّ اَرْضِيْ وَاسِعَةٌ فَاِيَّايَ فَاعْبُدُوْنِ ﴿٥٦﴾

56. ఓ విశ్వసించిన నా దాసులారా! నిశ్చయంగా, నా భూమి ఎంతో విశాలమైనది. కావున మీరు కేవలం నన్నే ఆరాధించండి.[37]

---

36. చూడండి, 8:32.

37. ఏ స్థలంలోనైతే అల్లాహ్ (సు.తా.)ను ఆరాధించడం కష్టమయిపోతుందో మరియు ఇస్లాం ధర్మం మీద నిలువడం దుర్భరమవుతుందో అలాంటి చోటునుండి ప్రస్థానం (హిజ్రత్) చేయటానికి అనుమతి ఇవ్వబడింది. ఉదాహరణకు మొట్టమొదటి ముస్లింలు 'హబషాకు, ప్రస్థానం చేశారు, దాని తరువాత మదీనాకు.

كُلُّ نَفْسٍ ذَآئِقَةُ الْمَوْتِ ۗ ثُمَّ إِلَيْنَا تُرْجَعُونَ ﴿٥٧﴾

57. ప్రతి ప్రాణి చావును చవిచూస్తుంది. ఆ తరువాత మీరందరూ మా వైపునకే మరలింపబడతారు.

وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَنُبَوِّئَنَّهُم مِّنَ الْجَنَّةِ غُرَفًا تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا ۚ نِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴿٥٨﴾

58. ఇక ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేస్తారో! వారికి మేము స్వర్గంలో గొప్ప భవనాలలో స్థిరనివాసం ఇస్తాము. దానిక్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు. సత్కార్యాలు చేసిన వారి ప్రతిఫలం ఎంత శ్రేష్ఠమైనది!

الَّذِينَ صَبَرُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٥٩﴾

59. (వారికే) ఎవరైతే సహనంవహించి తమ ప్రభువునే నమ్ముకొని ఉంటారో!

وَكَأَيِّن مِّن دَابَّةٍ لَّا تَحْمِلُ رِزْقَهَا اللَّهُ يَرْزُقُهَا وَإِيَّاكُمْ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٦٠﴾

60. మరియు (ప్రపంచంలో) ఎన్నో ప్రాణులున్నాయి. అవి తమ జీవనోపాధిని తాము సాధించలేవు! అల్లాహ్‌యే వాటికీ మరియు మీకు కూడా జీవనోపాధిని సమకూర్చుతున్నాడు. మరియు ఆయనే సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ لَيَقُولُنَّ اللَّهُ ۖ فَأَنَّىٰ يُؤْفَكُونَ ﴿٦١﴾

61. మరియు ఒకవేళ నీవు వారితో: "ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించి, సూర్యచంద్రులను ఉపయుక్తంగా చేసింది ఎవరు?" అని అడిగితే, వారు తప్పక: "అల్లాహ్!" అని అంటారు. అయినా వారు ఎందుకు మోసగింపబడుతున్నారు (సత్యం నుండి మరలింపబడుతున్నారు)?

اللَّهُ يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ مِنْ عِبَادِهِ وَيَقْدِرُ لَهُ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿٦٢﴾

62. అల్లాహ్ తన దాసులలో, తానుకోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు తాను కోరినవారికి దానిని మితంగా ఇస్తాడు. నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతిదానిని గురించి బాగా తెలుసు.[38]

---

38. అల్లాహ్(సు.తా.) ఇహలోకంలో ప్రసాదించే ధనసంపత్తులకు విశ్వాసంతో, సత్కార్యాలతో సంబంధంలేదు. అల్లాహ్(సు.తా.) ధనసంపత్తులు, హోదాలు ఇచ్చేది లేక పేదవారిగాఉంచేది కూడా మానవులను పరీక్షించడానికే. ఇహలోకజీవితం అతి స్వల్పమైనది. కానీ శాశ్వతమైన పరలోకజీవితంలో కేవలం విశ్వాసులై సత్కార్యాలు చేసి అల్లాహ్ (సు.తా.) అనుమతితో స్వర్గం పొందినవారికే ఎడతెగని శాశ్వత సుఖసంతోషాలు ఉంటాయి.

وَلَئِنْ سَأَلْتَهُمْ مَّن نَّزَّلَ مِنَ السَّمَآءِ مَآءً فَأَحْيَا بِهِ الْأَرْضَ مِنۢ بَعْدِ مَوْتِهَا لَيَقُولُنَّ اللَّهُ ۚ قُلِ الْحَمْدُ لِلَّهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿٦٣﴾

63. మరియు ఒకవేళ నీవు వారితో: "ఆకాశం నుండి నీటిని కురిపించి, దాని నుండి నిర్జీవంగా ఉన్న భూమికి జీవితాన్ని ఇచ్చింది ఎవరు?" అని అడిగితే వారు తప్పకుండా: "అల్లాహ్!" అని అంటారు. నీవు ఇలా అను: "సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే!" కాని చాలా మంది అర్థంచేసుకోలేరు.[39]

وَمَا هَٰذِهِ الْحَيَوٰةُ الدُّنْيَآ إِلَّا لَهْوٌ وَلَعِبٌ ۚ وَإِنَّ الدَّارَ الْآخِرَةَ لَهِيَ الْحَيَوَانُ ۚ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٦٤﴾

64. మరియు ఈ ప్రాపంచిక జీవితం కేవలం వినోద కాలక్షేపం మరియు క్రీడ మాత్రమే. మరియు అసలు పరలోక గృహజీవితమే వాస్తవమైన జీవితం. ఇది వారు తెలుసుకుంటే ఎంత బాగుండేది!

فَإِذَا رَكِبُوا فِي الْفُلْكِ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ فَلَمَّا نَجَّىٰهُمْ إِلَى الْبَرِّ إِذَا هُمْ يُشْرِكُونَ ﴿٦٥﴾

65. వారు నావలోకి ఎక్కినప్పుడు తమ భక్తిని కేవలం అల్లాహ్‌కు మాత్రమే ప్రత్యేకించు కొని, ఆయననే ప్రార్థిస్తారు; కాని ఆయన వారిని రక్షించి నేలమీదకు తీసుకురాగానే ఆయనకు సాటి కల్పించసాగుతారు.[40]

لِيَكْفُرُوا بِمَآ ءَاتَيْنَٰهُمْ وَلِيَتَمَتَّعُوا ۖ فَسَوْفَ يَعْلَمُونَ ﴿٦٦﴾

66. ఈ విధంగా మేము వారికి ప్రసాదించిన వాటికి కృతఘ్నులై (ప్రాపంచిక) భోగభాగ్యాలలో మునిగివున్న (దాని ఫలితం), వారు ముమ్ముందు తెలుసుకుంటారు.

---

39. దీనిని అర్థం చేసుకోవటానికి వారు తమ తెలివిని ఉపయోగించరు. కావున వారు విగ్రహాలను, జిన్నాతులను, చచ్చినవారిని, పుణ్య పురుషులను, దేవదూతలను మొదలైన వాటిని తమ ఆరాధ్య దైవాలుగా చేసుకుంటారు.

40. ఇక్రిమ (ర'ది.'అ.) మక్కా విజయం సమయంలో మక్కా విడిచి పారిపోతాడు. అతడు ఒక నావలోఎక్కి పోతూఉండగా అది ప్రమాదంలో చిక్కుకుంటుంది. దానిలో ఉన్నవారు పరస్పరం ఇలా చెప్పుకుంటారు: "అల్లాహ్(సు.తా.)ను వేడుకోండి. ఆయన తప్ప మమ్మల్ని మరెవ్వరూ కాపాడలేరు." అప్పుడు అతడు ఆలోచిస్తాడు: "సముద్రంలో అల్లాహ్ (సు.తా.) తప్ప మరొకరు కాపాడలేకుంటే నేలపై కూడా ఇతరులెవ్వరూ కాపాడలేరు. ఒకవేళ తాను ఇక్కడనుండి బ్రతికి బయటపడితే దైవప్రవక్త ('స'అస) సన్నిధిలోకి పోయి ఇస్లాం స్వీకరిస్తాను." అని అనుకుంటాడు. అదేవిధంగా జరుగుతుంది. అతడు (ర'ది.'అ.) ఇస్లాం స్వీకరించి ఇస్లాం ప్రచారంలో చాలా పాటుపడ్డాడు. (ఇబ్నె-కసీ'ర్).

67. ఏమీ? వారికి తెలియదా? నిశ్చయంగా మేము 'హరమ్‌ను (మక్కాను) ఒక శాంతినిలయంగా నెలకొల్పామని![41] మరియు వారి చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు వారినుండి లాక్కోబడుతున్నారని? అయినా వారు అసత్యాన్ని నమ్మి, అల్లాహ్ అనుగ్రహాన్ని తిరస్కరిస్తారా?

أَوَلَمْ يَرَوْا أَنَّا جَعَلْنَا حَرَمًا آمِنًا وَيُتَخَطَّفُ النَّاسُ
مِنْ حَوْلِهِمْ ۚ أَفَبِالْبَاطِلِ يُؤْمِنُونَ وَبِنِعْمَةِ اللَّهِ
يَكْفُرُونَ ﴿٦٧﴾

68. మరియు అల్లాహ్ మీద అబద్ధాలు కల్పించే వానికంటే, లేక తనవద్దకు సత్యం వచ్చినపుడు దానిని అబద్ధమని తిరస్కరించే వానికంటే, ఎక్కువ దుర్మార్గుడు ఎవడు? ఏమీ? ఇలాంటి సత్యతిరస్కారులకు నరకమే నివాసస్థలం కాదా?

وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ
بِالْحَقِّ لَمَّا جَاءَهُ ۚ أَلَيْسَ فِي جَهَنَّمَ مَثْوًى
لِلْكَافِرِينَ ﴿٦٨﴾

69. మరియు ఎవరైతే మా కొరకు హృదయపూర్వకంగా పాటుపడతారో, వారికి మేము మా మార్గాల వైపునకు మార్గదర్శకత్వం చేస్తాము. మరియు నిశ్చయంగా, అల్లాహ్ సజ్జనులకు తోడుగా ఉంటాడు. (1/8)

وَالَّذِينَ جَاهَدُوا فِينَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ۚ
وَإِنَّ اللَّهَ لَمَعَ الْمُحْسِنِينَ ﴿٦٩﴾

*****

---

41. చూడండి, 28:57.

***

30. సూరహ్ అర్ రూమ్

سُوْرَةُ الرُّوْمِ

అర్-రూమ్: బైజాంతీన్ (Eastern Roman Empire / The Byzantine / Constantinople) అంటే రోమన్ సామ్రాజ్యం. వీరు గ్రంథ ప్రజలు (క్రైస్తవులు). పర్షియన్‌లు అగ్ని పూజారులు. ఆ కాలంలో ఈ రెండే పెద్ద సామ్రాజ్యాలు ఉండేవి. ఈ సూరహ్ మధ్య మక్కా కాలంలో, ప్రస్థానం (హిజ్రత్) కంటే 6-7 సంవత్సరాలకు ముందు (క్రీ.శ. 615-616) లలో అవతరింపజేయబడింది. ఇందులో 60 ఆయతులు ఉన్నాయి. ఇలాంటి నాలుగు సూరాహ్‌ల వరుసలో ఇది రెండవది. (29-32) ఈ నాలుగు సూరాహ్‌లు, అలీఫ్ లామ్ మీమ్ అక్షరాలతో ప్రారంభమవుతున్నాయి. క్రైస్తవ రాజులైన రోమన్‌లు, పర్షియన్‌లకు జేరూసలం మరియు ఇతర భాగాలు కోల్పోతారు. పర్షియన్‌లంటే ఇష్టపడే మక్కా ముష్రికులు దీనికి సంతోషపడి దైవప్రవక్త ('స'అస)ను మరియు అతని తోటి ముస్లింలను ఎగతాళిచేస్తారు. అప్పుడు ఈ సూరహ్ అవతరింపజేయబడుతుంది. అల్లాహ్ (సు.తా.) వాగ్దానం ప్రకారం 7 సంవత్సారాలలోనే రోమన్‌లు తిరిగి జేరూసలంను తీసుకుంటారు. రోమన్ చక్రవర్తి హెరాకల్ (Heraclius) పర్షియన్‌లను ఓడించి వారిని ఏసియామైనర్ నుండి పారద్రోలుతాడు. చివరకు క్రీ. శకం 626లో పర్షియన్ సామ్రాజ్యం పూర్తిగా నిర్మూలించబడుతుంది. రోమన్‌ల ఈ విజయం ఖుర్ఆన్‌లో చెప్పబడిన దాన్ని సత్యపరుస్తుంది.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

1. * అలిఫ్-లామ్-మీమ్.

2. రోమన్‌లు పరాజితులయ్యారు;

3. తమ పొరుగు భూభాగంలోనే! మరియు వారు తమ ఈ పరాజయం తరువాత, తిరిగి విజేతలు కాగలరు[1]

4. (రాబోయే) కొన్ని[2] సంవత్సరాలలోనే. మొదటనయినా, తరువాతనయినా నిర్ణయాధికారం కేవలం అల్లాహ్‌దే మరియు ఆరోజు విశ్వాసులు సంతోషపడతారు;

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓ ۚ ﴿١﴾

غُلِبَتِ الرُّوْمُ ۙ ﴿٢﴾

فِيْٓ اَدْنَى الْاَرْضِ وَهُمْ مِّنْۢ بَعْدِ غَلَبِهِمْ سَيَغْلِبُوْنَ ۙ ﴿٣﴾

فِيْ بِضْعِ سِنِيْنَ ۗ لِلّٰهِ الْاَمْرُ مِنْ قَبْلُ وَمِنْۢ بَعْدُ ۭ وَيَوْمَىِٕذٍ يَّفْرَحُ الْمُؤْمِنُوْنَ ۙ ﴿٤﴾

1. పొరుగు నేల అంటే షామ్ మరియు ఫలస్తీన్.
2. బి'ద్ఇన్: అంటే, 3 నుండి 10 అని అర్థం.

بِنَصۡرِ ٱللَّهِۚ يَنصُرُ مَن يَشَآءُۖ وَهُوَ ٱلۡعَزِيزُ ٱلرَّحِيمُ ٥

5. అల్లాహ్ ప్రసాదించిన సహాయానికి.[3] ఆయన తనకు ఇష్టమైనవారికి సహాయం చేస్తాడు. మరియు ఆయనే సర్వశక్తి మంతుడు, అపార కరుణాప్రదాత.

وَعۡدَ ٱللَّهِۖ لَا يُخۡلِفُ ٱللَّهُ وَعۡدَهُۥ وَلَٰكِنَّ أَكۡثَرَ ٱلنَّاسِ لَا يَعۡلَمُونَ ٦

6. మరియు (ఇది) అల్లాహ్ చేసిన వాగ్దానం అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు, కానీ వాస్తవానికి చాలామందికి ఇది తెలియదు.[4]

يَعۡلَمُونَ ظَٰهِرٗا مِّنَ ٱلۡحَيَوٰةِ ٱلدُّنۡيَا وَهُمۡ عَنِ ٱلۡأٓخِرَةِ هُمۡ غَٰفِلُونَ ٧

7. వారికి ఇహలోక జీవితపు బాహ్యారూపం మాత్రమే తెలుసు మరియు వారు పరలోకాన్ని గురించి ఏమరుపాటులో పడిఉన్నారు.

أَوَلَمۡ يَتَفَكَّرُواْ فِيٓ أَنفُسِهِمۗ مَّا خَلَقَ ٱللَّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضَ وَمَا بَيۡنَهُمَآ إِلَّا بِٱلۡحَقِّ وَأَجَلٖ مُّسَمّٗىۗ وَإِنَّ كَثِيرٗا مِّنَ ٱلنَّاسِ بِلِقَآيِٕ رَبِّهِمۡ لَكَٰفِرُونَ ٨

8. ఏమీ? వారు తమలో తాము (ఎన్నడూ) ఆలోచించలేదా? ఆకాశాలనూ భూమినీ మరియు వాటిమధ్య ఉన్నదంతా, అల్లాహ్ సత్యంతో ఒక నిర్ణీతగడువు కొరకు మాత్రమే సృష్టించాడని? అయినా నిశ్చయంగా ప్రజలలో చాలామంది తమ ప్రభువును దర్శించవలసి వున్న వాస్తవాన్ని తిరస్కరిస్తున్నారు.

أَوَلَمۡ يَسِيرُواْ فِي ٱلۡأَرۡضِ فَيَنظُرُواْ كَيۡفَ كَانَ عَٰقِبَةُ ٱلَّذِينَ مِن قَبۡلِهِمۡۚ كَانُوٓاْ أَشَدَّ مِنۡهُمۡ قُوَّةٗ وَأَثَارُواْ ٱلۡأَرۡضَ وَعَمَرُوهَآ أَكۡثَرَ مِمَّا عَمَرُوهَا وَجَآءَتۡهُمۡ رُسُلُهُم بِٱلۡبَيِّنَٰتِۖ فَمَا كَانَ ٱللَّهُ لِيَظۡلِمَهُمۡ وَلَٰكِن كَانُوٓاْ أَنفُسَهُمۡ يَظۡلِمُونَ ٩

9. ఏమీ? వీరు భూమిపై ప్రయాణం చేయలేదా? వీరి పూర్వీకుల గతి ఏమయిందో చూడటానికి? వారు, వీరికంటే ఎక్కువ బలవంతులుగా ఉండేవారు మరియు వారు భూమిని బాగా దున్నేవారు, సేద్యం చేసే వారు మరియు *దానిపై, వీరి కట్టడాల కంటే ఎక్కువ కట్టడాలుకట్టారు*[5] మరియు వారివద్దకు వారి సందేశహరులు, స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చారు. అల్లాహ్ వారికెలాంటి అన్యాయం చేయలేదు, కాని వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు.

---

3. ఇది దాదాపు ఎనిమిది సంవత్సరాల తరువాత 2 హిజ్రీలో (**622** క్రీస్తు శకంలో) కాబోయే బద్ర్ యుద్ధం గురించి చెప్పబడుతోంది.

4. ఇది రోమన్‌లు తిరిగి విజేతలౌతారన్న వాగ్దానం. అది పూర్తిఅయింది.

5. వంకర అక్షరాలలో ఉన్నవాక్యం నోబుల్ ఖుర్ఆన్‌లో ఈ విధంగా వ్యాఖ్యానించబడింది: *"వారు దానిని వీరికంటే ఎక్కువ సంఖ్యాలో వసింపజేశారు."*

10. చివరకు చెడు కార్యాలు చేసినవారి ముగింపు చెడుగానే జరిగింది. ఎందుకంటే, వారు అల్లాహ్ సూచనలను అబద్ధాలని నిరాకరించే వారు వాటిని గురించి ఎగతాళి చేసేవారు.

ثُمَّ كَانَ عَاقِبَةَ الَّذِينَ أَسَاءُوا السُّوأَىٰ
أَن كَذَّبُوا بِآيَاتِ اللَّهِ وَكَانُوا بِهَا يَسْتَهْزِئُونَ ١٠

11. అల్లాహ్‌యే సృష్టిని ప్రారంభిస్తాడు, తరువాత దానిని తిరిగి ఉనికిలోకి (పూర్వ స్థితిలోకి) తెస్తాడు, ఆ తరువాత మీరంతా ఆయన వైపునకే మరలింపబడతారు.

اللَّهُ يَبْدَأُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ ثُمَّ إِلَيْهِ تُرْجَعُونَ ١١

12. మరియు ఆ ఘడియ (పునరుత్థానం) ఆసన్నమైన రోజు, అపరాధులందరూ నిరాశచెందుతారు.

وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يُبْلِسُ الْمُجْرِمُونَ ١٢

13. మరియు వారు అల్లాహ్‌కు భాగ స్వాములుగా కల్పించిన వారెవ్వరూ వారి సిఫారసు చేయజాలరు. మరియు వారు కల్పించు కున్న తమ భాగస్వాములను తిరస్కరిస్తారు.

وَلَمْ يَكُن لَّهُم مِّن شُرَكَائِهِمْ شُفَعَاءُ
وَكَانُوا بِشُرَكَائِهِمْ كَافِرِينَ ١٣

14. మరియు ఆ ఘడియ (పునరుత్థానం) ఆసన్నమైనరోజు - ఆ రోజు వారు (ప్రజలు) - వేర్వేరు వర్గాలలో విభజింపబడతారు.

وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يَوْمَئِذٍ يَتَفَرَّقُونَ ١٤

15. అప్పుడు ఎవరైతే, విశ్వసించి, సత్కార్యాలు చేసి ఉంటారో, వారు ఉద్యాన వనంలో ఆనందంగా ఉంచబడతారు.

فَأَمَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَهُمْ
فِي رَوْضَةٍ يُحْبَرُونَ ١٥

16. మరియు ఎవరైతే సత్యతిరస్కారులై మా సూచనలను మరియు పరలోక సమావేశాన్ని తిరస్కరించారో, అలాంటి వారు శిక్షకొరకు హాజరు చేయబడతారు.[6]

وَأَمَّا الَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا وَلِقَاءِ
الْآخِرَةِ فَأُولَٰئِكَ فِي الْعَذَابِ مُحْضَرُونَ ١٦

17. కావున, మీరు సాయంత్రము వేళ మరియు ఉదయం పూట అల్లాహ్ పవిత్రతను కొనియాడండి.

فَسُبْحَانَ اللَّهِ حِينَ تُمْسُونَ وَحِينَ تُصْبِحُونَ ١٧

---

6. చూడండి, **7:147**.

18. మరియు ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ సర్వస్తోత్రాలు ఆయన(అల్లాహ్)కే మరియు సంధ్యాకాలంలోనూ మరియు మధ్యాహ్నకాలంలోనూ (స్తోత్రాలు ఆయనకే)![7]

وَلَهُ الْحَمْدُ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ وَعَشِيًّا وَّحِيْنَ تُظْهِرُوْنَ ﴿١٨﴾

19. ఆయన సజీవిని నిర్జీవినుండి తీస్తాడు. మరియు నిర్జీవిని సజీవినుండి తీస్తాడు. మరియు ఆయన భూమి మృతిచెందిన తరువాత దానికి ప్రాణంపోస్తాడు. ఇదేవిధంగా మీరుకూడా (గోరీలనుండి) వెలికితీయబడతారు.

يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَيُحْيِ الْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۗ وَكَذٰلِكَ تُخْرَجُوْنَ ﴿١٩﴾

20. మరియు ఆయన సూచనలలో ఒకటి మిమ్మల్ని మట్టినుండి సృష్టించటం.[8] ఆ తరువాత మీరు మానవులుగా (భూమిలో) వ్యాపిస్తున్నారు!

وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ اِذَآ اَنْتُمْ بَشَرٌ تَنْتَشِرُوْنَ ﴿٢٠﴾

21. మరియు ఆయన సూచనలలో; ఆయన మీ కొరకు మీ జాతి నుండియే - మీరు వారి వద్ద సౌఖ్యం పొందటానికి - మీ సహవాసులను (అ'జ్వాజ్‌లను) పుట్టించి, మీ మధ్య ప్రేమను మరియు కారుణ్యాన్ని కలిగించడం. నిశ్చయంగా, ఇందులో ఆలోచించే వారికి ఎన్నో సూచనలున్నాయి.

وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ خَلَقَ لَكُمْ مِّنْ اَنْفُسِكُمْ اَزْوَاجًا لِّتَسْكُنُوْٓا اِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ مَّوَدَّةً وَّرَحْمَةً ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ﴿٢١﴾

22. మరియు ఆయన సూచనలలో ఆయన ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించడం; మరియు మీ భాషలలో మరియు మీ రంగులలో ఉన్న విభేదాలు కూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో జ్ఞానులకు ఎన్నో సూచనలున్నాయి.

وَمِنْ اٰيٰتِهٖ خَلْقُ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَاخْتِلَافُ اَلْسِنَتِكُمْ وَاَلْوَانِكُمْ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّلْعٰلِمِيْنَ ﴿٢٢﴾

---

7. ఈ రెండు ఆయతులలో ప్రతి దినపు ఐదు నమా'జుల ప్రస్తావన ఉంది. తుమ్సూన అంటే మ'గ్రిబ్ మరియు ఇషా నమా'జులు. తు'స్బి'హూన అంటే ఫజ్ర్ నమా'జు. మరియు 'అషియ్యాన్ - 'అస్ర్ నమా'జు, తు''జ్'హిరూన్ - ''జుహ్ర్ నమా'జు అని అర్థం (ఫ'త్'హ్ అల్ ఖదీర్). ఇంకా చూడండి, **11:114**, **17:78** మరియు **20:130**.

8. చూడండి, **3:59**, **23:12** మరియు ఇతరచోట్లలో కూడా.

وَمِنْ اٰيٰتِهٖ مَنَامُكُمْ بِالَّيْلِ وَالنَّهَارِ وَابْتِغَآؤُكُمْ مِّنْ فَضْلِهٖ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ﴿۲۳﴾

23. మరియు ఆయన సూచనలలో, మీరు రాత్రిపూట మరియు పగటిపూట, నిద్ర పోవటం మరియు మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించడం కూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో శ్రద్ధతో వినేవారికి ఎన్నో సూచనలున్నాయి.

وَمِنْ اٰيٰتِهٖ يُرِيْكُمُ الْبَرْقَ خَوْفًا وَّطَمَعًا وَّيُنَزِّلُ مِنَ السَّمَآءِ مَآءً فَيُحْىٖ بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ﴿۲۴﴾

24. మరియు ఆయన సూచనలలో, ఆయన మీకు మెరుపును చూపించి, భయాన్ని మరియు ఆశను కలుగజేయటం;[9] మరియు ఆకాశం నుండి నీటిని కురిపించి దానితో నిర్జీవి అయిన భూమికి ప్రాణం పోయడం కూడా ఉన్నాయి. నిశ్చయంగా, ఇందులో బుద్ధి మంతులకు ఎన్నో సూచనలున్నాయి.

وَمِنْ اٰيٰتِهٖۤ اَنْ تَقُوْمَ السَّمَآءُ وَالْاَرْضُ بِاَمْرِهٖ ؕ ثُمَّ اِذَا دَعَاكُمْ دَعْوَةً ۖۗ مِّنَ الْاَرْضِ ۖۗ اِذَاۤ اَنْتُمْ تَخْرُجُوْنَ ﴿۲۵﴾

25. మరియు ఆయన సూచనలలో, ఆయన ఆజ్ఞతో భూమ్యాకాశాలు నిలకడ కలిగి ఉండటం.[10] ఆ తరువాత ఆయన మిమ్మల్ని ఒక్కపిలుపు పిలువగానే మీరంతా భూమినుండి లేచి ఒకేసారి బయటికి రావడం కూడా ఉన్నాయి.

وَلَهٗ مَنْ فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ كُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ﴿۲۶﴾

26. మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సమస్తమూ ఆయనదే. అన్నీ ఆయనకే ఆజ్ఞావర్తనులై ఉంటాయి.

وَهُوَ الَّذِىْ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ وَهُوَ اَهْوَنُ عَلَيْهِ ؕ وَلَهُ الْمَثَلُ الْاَعْلٰى فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿۲۷﴾

27. మరియు ఆయనే సృష్టిని ఆరంభించిన వాడు, ఆ తరువాత దానిని తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడు.[11] ఇది ఆయనకు ఎంతో సులభమైనది. భూమ్యాకాశాలలో ఆయన సామ్యమే సర్వోన్నతమైనది.[12] ఆయనే సర్వ శక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

---

9. వర్షం కురువవచ్చునే ఆశ. చూడండి, **13:12**.
10. చూడండి, **13:2**.
11. చూడండి, **10:4**.
12. చూడండి, **42:11**.

ضَرَبَ لَكُمْ مَّثَلًا مِّنْ اَنْفُسِكُمْ ؕ هَلْ لَّكُمْ مِّنْ مَّا مَلَكَتْ اَيْمَانُكُمْ مِّنْ شُرَكَآءَ فِیْ مَا رَزَقْنٰكُمْ فَاَنْتُمْ فِیْهِ سَوَآءٌ تَخَافُوْنَهُمْ كَخِیْفَتِكُمْ اَنْفُسَكُمْ ؕ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰیٰتِ لِقَوْمٍ یَّعْقِلُوْنَ ﴿۲۸﴾

28. ఆయన, స్వయంగా మీకే చెందిన ఒక ఉపమానాన్ని మీకు తెలుపుతున్నాడు. ఏమీ? మేము మీకు జీవనోపాధిగా సమకూర్చిన దానిలో మీ బానిసలు మీతోపాటు సరిసమానులుగా, భాగస్వాములు కాగలరా? మీరు పరస్పరం ఒకరిపట్ల నొకరు భీతికలిగి ఉన్నట్లు వారిపట్ల కూడా భీతి కలిగిఉంటారా? ఈ విధంగా మేము బుద్ధిమంతులకు మా సూచనలను వివరిస్తూ ఉంటాము.[13]

بَلِ اتَّبَعَ الَّذِیْنَ ظَلَمُوْۤا اَهْوَآءَهُمْ بِغَیْرِ عِلْمٍ ۚ فَمَنْ یَّهْدِیْ مَنْ اَضَلَّ اللّٰهُ ؕ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِیْنَ ﴿۲۹﴾

29. కాని దుర్మార్గులైనటువంటి వారు, తెలివిలేనిదే, తమ కోరికలను అనుసరిస్తారు. అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో వదిలిన వ్యక్తికి మార్గదర్శకత్వం ఎవడు చేయగలడు?[14] మరియు వారికి సహాయపడే వారు ఎవ్వరూ ఉండరు.

فَاَقِمْ وَجْهَكَ لِلدِّیْنِ حَنِیْفًا ؕ فِطْرَتَ اللّٰهِ الَّتِیْ فَطَرَ النَّاسَ عَلَیْهَا ؕ لَا تَبْدِیْلَ لِخَلْقِ اللّٰهِ ؕ ذٰلِكَ الدِّیْنُ الْقَیِّمُ ۙ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا یَعْلَمُوْنَ ﴿۳۰﴾

30. కావున నీవు నీ ముఖాన్ని, ఏకాగ్ర చిత్తంతో, సత్యధర్మం (ఇస్లాం) దిశలో స్థిరంగా నిలుపు. అల్లాహ్ మానవులను ఏ స్వభావంతో పుట్టించాడో, ఆ స్వభావంపైననే వారు

---

13. చూడండి, **16:75-76**. ఇటువంటి సామెతలకు. మానవులు, తమతోటి మానవులైన బానిసలను తమతో పాటు సమానులుగా స్వీకరించలేరు. అయితే అల్లాహ్ (సు.తా.) సర్వసృష్టికర్త తాను సృష్టించిన దానిని తనకు సమానంగా ఏ విధంగా స్వీకరించగలడు. ఆయన(సు.తా.)ను వదలి, ఆయన పుట్టించిన వాటిని ఆరాధించటం ఎలా క్షమించగలడు. అందుకే ఆయన ఖుర్ఆన్‌లో వ్యక్తం చేశాడు. షిర్క్ (అల్లాహ్‌కు సాటికల్పించడం) అల్లాహ్ (సు.తా.) ఎన్నటికీ క్షమించడు.

14. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) తరఫునుండి వారికే మార్గదర్శకత్వం లభిస్తుంది, ఎవరైతే మార్గదర్శకత్వాన్ని అపేక్షిస్తారో! ఇక ఎవరైతే హృదయపూర్వకంగా అల్లాహ్ (సు.తా.) మార్గదర్శకత్వాన్ని అపేక్షించరో ఆయన వారిని మార్గభ్రష్టత్వంలో వదలుతాడు. ఇదే సున్నతుల్లాహ్ అల్లాహ్ (సు.తా.) సంప్రదాయం. ఈ విషయం ఖుర్ఆన్‌లో ఎన్నోసార్లు విశదీకరించబడింది. అల్లాహ్ (సు.తా.) మానవులకు మరియు జిన్నాతులకు మంచి చెడుల మధ్య విచక్షణా జ్ఞానాన్నొసంగి; విశ్వసించి, మంచి పనులు చేసేవారికి స్వర్గం మరియు చెడుదారి పట్టేవారికి నరకం, అని వ్యక్తంచేశాడు. మరియు ప్రతి యుగం వారికి, అల్లాహ్(సు.తా.)ను మాత్రమే ఆరాధించమని మరియు మంచిని చేయమని ఆదేశించటానికి, చెడునుండి నివారించటానికి మార్గదర్శకులుగా ప్రవక్తలను పంపి, వారి వద్దకు దివ్యజ్ఞానం (వ'హీ) పంపుతూ వచ్చాడు. చూడండి, **14:4** మరియు **2:7**.

ఉంటారు.[15] అల్లాహ్ సృష్టి స్వభావాన్ని (ఎవ్వరూ) మార్చలేరు. ఇదే సరైన ధర్మం, కాని చాలామంది ఇది ఎరుగరు. (1/4)

مُنِيبِينَ إِلَيْهِ وَاتَّقُوهُ وَأَقِيمُوا الصَّلَوٰةَ وَلَا تَكُونُوا مِنَ الْمُشْرِكِينَ ﴿٣١﴾

31. * (ఎల్లప్పుడు) మీరు ఆయన వైపునకే పశ్చాత్తాపంతో మరలుతూ ఉండండి. మరియు ఆయనయందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు నమా'జ్‌ను స్థాపించండి. మరియు ఆయన(అల్లాహ్)కు సాటి (భాగస్వాములు) కల్పించే వారిలో చేరిపోకండి;

مِنَ الَّذِينَ فَرَّقُوا دِينَهُمْ وَكَانُوا شِيَعًا ۖ كُلُّ حِزْبٍ بِمَا لَدَيْهِمْ فَرِحُونَ ﴿٣٢﴾

32. వారిలో ఎవరైతే, తమ ధర్మాన్ని విభజించి వేర్వేరు తెగలుగా చేసుకున్నారో! ప్రతివర్గం వారు తమ వద్దనున్న దాని (సిద్ధాంతం)తోనే సంతోషపడుతున్నారు.[16]

وَإِذَا مَسَّ النَّاسَ ضُرٌّ دَعَوْا رَبَّهُم مُّنِيبِينَ إِلَيْهِ ثُمَّ إِذَا أَذَاقَهُم مِّنْهُ رَحْمَةً إِذَا فَرِيقٌ مِّنْهُم بِرَبِّهِمْ يُشْرِكُونَ ﴿٣٣﴾

33. మరియు మానవులకు ఆపద వచ్చినపుడు, వారు తమ ప్రభువు వైపునకు పశ్చాత్తాపంతో మరలి ఆయనను వేడుకుంటారు. ఆ తరువాత ఆయన కారుణ్యం నుండి కొంత వారికి రుచి చూపించినప్పుడు, వారిలో కొందరు తమ ప్రభువుకు సాటి (భాగస్వాములను) కల్పించసాగుతారు;[17]

---

15. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ప్రతివ్యక్తి పుట్టుకతో స్వాభావికంగా అల్లాహ్ (సు.తా.)కు విధేయుడు (ముస్లిం) అయి ఉంటాడు. కానీ ముస్లిమేతరులైన అతని తల్లిదండ్రులు అతనిని యూదుడు, క్రైస్తవుడు, మజూసీ (లేక ఇతర మతస్తుడి)గా చేస్తారు,' ('స'హీ'హ్ బు'ఖారీ మరియు 'స'హీ'హ్ ముస్లిం).

16. అంటే ప్రతి ధర్మం, తెగ లేక వర్గం వారు తాము అనుసరించే దానితోనే సంతుష్టులై ఉంటారు. మరియు వారివద్ద దానిని సమర్థించే వాదాలు కూడా ఉంటాయి. వాస్తవానికి సత్యం మీద ఒకే ఒక్క ధర్మం, తెగ ఉండగలదు. ఆ ధర్మమే అల్లాహ్ (సు.తా.) మార్గదర్శకత్వం చేసిన, ప్రవక్తలందరూ మరియు చివరి ప్రవక్త ము'హమ్మద్ ('స'అస) కూడా అనుసరించి, బోధించిన ధర్మం ఇస్లాం; మహాప్రవక్త ('స'అస) మరియు అతని అనుచరు (ర'ది.'అన్హుమ్)లు అనుసరించిన ధర్మం. ఇంకా చూడండి, **6:159**, **21:92-93** మరియు **23:52-53**.

17. చూడండి, **16:54**.

34. మేము వారికి ప్రసాదించిన దానికి (అనుగ్రహాలకు) కృతఘ్నత చూపటానికి (వారు అలా చేస్తారు). సరే! మీరు కొంతకాలం సుఖసంతోషాలు అనుభవించండి, త్వరలోనే మీరు (మీ ముగింపును) తెలుసుకుంటారు.

لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ ۚ فَتَمَتَّعُوا فَسَوْفَ تَعْلَمُونَ ﴿٣٤﴾

35. లేక మేము వారిపై ఏదైనా ప్రమాణాన్ని[18] అవతరింపజేశామా, అది వారు ఆయనకు కల్పించే భాగస్వాములను గురించి పలుకటానికి?[19]

أَمْ أَنزَلْنَا عَلَيْهِمْ سُلْطَانًا فَهُوَ يَتَكَلَّمُ بِمَا كَانُوا بِهِ
يُشْرِكُونَ ﴿٣٥﴾

36. మరియు మేము మానవులకు కారుణ్యపు రుచి చూపించినప్పుడు వారు దానితో చాలా సంతోషపడతారు. కాని వారు తమ చేతులారా చేసుకున్న కర్మల ఫలితంగా[20] వారికేదైనా కీడు కలిగితే నిరాశచెందుతారు.

وَإِذَا أَذَقْنَا النَّاسَ رَحْمَةً فَرِحُوا بِهَا ۖ وَإِن تُصِبْهُمْ
سَيِّئَةٌ بِمَا قَدَّمَتْ أَيْدِيهِمْ إِذَا هُمْ يَقْنَطُونَ ﴿٣٦﴾

37. ఏమీ? వారికి తెలియదా? అల్లాహ్ తాను కోరిన వారికి జీవనోపాధిని పుష్కలంగా ఇస్తాడని మరియు (తాను కోరినవారికి) మితంగా ఇస్తాడని? నిశ్చయంగా, ఇందులో విశ్వసించే వారికి ఎన్నో సూచనలున్నాయి.

أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ يَبْسُطُ الرِّزْقَ لِمَن يَشَاءُ
وَيَقْدِرُ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٣٧﴾

38. కావున నీవు నీ బంధువుకు అతని హక్కు ఇవ్వు మరియు యాచించని పేదవానికి మరియు బాటసారికి (కూడా).[21] ఇది అల్లాహ్ ప్రసన్నతను కోరే వారికి ఎంతో ఉత్తమమైనది. మరియు ఇలాంటివారే సాఫల్యము పొందేవారు.

فَآتِ ذَا الْقُرْبَىٰ حَقَّهُ وَالْمِسْكِينَ وَابْنَ
السَّبِيلِ ۚ ذَٰلِكَ خَيْرٌ لِّلَّذِينَ يُرِيدُونَ وَجْهَ اللَّهِ ۖ
وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٣٨﴾

---

18. సుల్'తానున్: అంటే ఇక్కడ దివ్యజ్ఞానం వ'హీ అని అర్థం.

19. చూడండి, **35:40**.

20. చూడండి, **4:79**.

21. చూడండి, **17:26**. బంధువులకు, పేదవారికి మరియు బాటసారులకు మీరు ఇచ్చేది వారిపై చేసిన అనుగ్రహం కాదు. మీరు వారిహక్కు చెల్లిస్తున్నారు. పేదవాడైన దగ్గరి బంధువుకు ఇవ్వటం వల్ల రెండింతలు పుణ్యం దొరుకుతుంది. ఒకటి నీవు నీ దగ్గరివానికి ఇచ్చినందుకు, రెండవది పేదవానికి ఇచ్చినందుకు ('స'హీ'హ్ 'హదీస్').

وَمَآ اٰتَيۡتُمۡ مِّنۡ رِّبًا لِّيَرۡبُوَا۟ فِىۡۤ اَمۡوَالِ النَّاسِ فَلَا يَرۡبُوۡا عِنۡدَ اللّٰهِ‌ۚ وَمَآ اٰتَيۡتُمۡ مِّنۡ زَكٰوةٍ تُرِيۡدُوۡنَ وَجۡهَ اللّٰهِ فَاُولٰٓـئِكَ هُمُ الۡمُضۡعِفُوۡنَ ﴿۳۹﴾

39. మరియు మీరు ప్రజలకు - రిబా'[22] (వడ్డీ మీద డబ్బు / కానుకలు) ఇచ్చి దాని ద్వార వారి సంపదనుండి వృద్ధి పొందాలని - ఇచ్చే ధనం, అల్లాహ్ దృష్టిలో ఏ మాత్రం వృద్ధి పొందదు. మరియు మీరు అల్లాహ్ ప్రసన్నతను పొందే ఉద్దేశంతో ఏదైనా దానం ('జకాత్) చేస్తే అలాంటి వారి (సంపద) ఎన్నోరెట్లు అధికమవుతుంది.

اَللّٰهُ الَّذِىۡ خَلَقَكُمۡ ثُمَّ رَزَقَكُمۡ ثُمَّ يُمِيۡتُكُمۡ ثُمَّ يُحۡيِيۡكُمۡ‌ؕ هَلۡ مِنۡ شُرَكَآٮِٕكُمۡ مَّنۡ يَّفۡعَلُ مِنۡ ذٰ لِكُمۡ مِّنۡ شَىۡءٍ‌ؕ سُبۡحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشۡرِكُوۡنَ ﴿۴۰﴾

40. అల్లాహ్‌యే మిమ్మల్ని పుట్టించాడు, తరువాత జీవనోపాధినిచ్చాడు. తరువాత ఆయనే మిమ్మల్ని మరణింపజేస్తాడు. ఆ తరువాత మళ్ళీ బ్రతికిస్తాడు. అయితే? మీరు (అల్లాహ్‌కు) సాటిగా (భాగస్వాములుగా) కల్పించినవారిలో, ఎవడైనా వీటిలో నుండి ఏదైనా ఒక్క పనిని చేయగలవాడు ఉన్నాడా![23] ఆయన సర్వ లోపాలకు అతీతుడు, మీరు సాటికల్పించే భాగ స్వాములకంటే ఆయన మహోన్నతుడు.

ظَهَرَ الۡفَسَادُ فِى الۡبَرِّ وَالۡبَحۡرِ بِمَا كَسَبَتۡ اَيۡدِى النَّاسِ لِيُذِيۡقَهُمۡ بَعۡضَ الَّذِىۡ عَمِلُوۡا لَعَلَّهُمۡ يَرۡجِعُوۡنَ ﴿۴۱﴾

41. మానవులు తమ చేజేతులా సంపాదించుకున్న దాని ఫలితంగా భూమిలో మరియు సముద్రంలో కల్లోలం వ్యాపించింది. ఇది వారిలో కొందరు చేసిన దుష్కర్మల ఫలితాన్ని రుచి చూపటానికి, బహుశా ఇలాగైనా వారు (అల్లాహ్ వైపునకు) మరలుతారేమోనని!

---

22. రిబా': వడ్డీ అనేపదం ఖుర్ఆన్ అవతరణా క్రమంలో ఈ ఆయత్‌లో మొదటిసారి వచ్చింది. దాని అర్థం: ఏదైనా ఇచ్చి ఇచ్చిన దానికంటే ఎక్కువ తీసుకోవటం. ఇబ్నె 'అబ్బాస్ మరియు చాలామంది ఇతర 'స'హాబీలు (ర'ది.'అన్హుమ్) ఈ ఆయత్‌లో వచ్చిన పదం రిబా' అంటే ఈ విధమైన వ్యాఖ్యానం కూడా ఇచ్చారు: ఒక పేదవాడు ఒక ధనవంతునికి లేక ఒక వ్యక్తి తన రాజుకు, లేక ఒక సేవకుడు తనను పెట్టుకున్న వానికి, తాను ఇచ్చిన దానికంటే ఎక్కువ తిరిగి వచ్చుననే ఆశతో, ఇచ్చే బహుమానం, అని. ఇచ్చేటప్పుడు, ఎక్కువ తిరిగి వస్తుంది అనే భావన ఉండటం వల్లనే, ఇది నిషిద్ధం చేయబడింది (ఇబ్నె కసీ'ర్, అయ్‌సర్ అత్తఫాసీర్). చూడండి, **3:130** మరియు **2:275-281**.

23. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'ఒక దుష్టుడు మరణిస్తే, కేవలం మానవులేగాక పశుపక్షులు, చెట్లు చేమలు కూడా వాని నుండి శాంతి పొందుతాయి.' ('స'హీ'హ్ బు'ఖారీ, ముస్లిం).

42. వారితో ఇలా అను: "భూమిలో ప్రయాణం చేసి చూడండి, మీకు పూర్వం గతించిన వారి ముగింపు ఎలా జరిగిందో! వారిలో చాలామంది బహుదైవారాధకు లుండిరి."

قُلْ سِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلُ ۗ كَانَ اَكْثَرُهُمْ مُّشْرِكِيْنَ ﴿٤٢﴾

43. కావున నీవు నీ ముఖాన్ని సరైన ధర్మం (ఇస్లాం) వైపునకే స్థిరంగా నిలుపు[24] అల్లాహ్ తరఫునుండి ఆ రోజు రాకముందే దేనినైతే ఎవ్వడూ తొలగించలేడో! ఆ రోజు వారు పరస్పరం చెదిరిపోయి వేరవుతారు.[25]

فَاَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ الْقَيِّمِ مِنْ قَبْلِ اَنْ يَّاْتِيَ يَوْمٌ لَّا مَرَدَّ لَهٗ مِنَ اللّٰهِ يَوْمَئِذٍ يَّصَّدَّعُوْنَ ﴿٤٣﴾

44. సత్యాన్ని తిరస్కరించినవాడు, తన తిరస్కార ఫలితాన్ని అనుభవిస్తాడు. మరియు సత్కార్యాలు చేసిన వారు, తమ కొరకే (సాఫల్యమార్గాన్ని) తయారు చేసుకుంటారు.

مَنْ كَفَرَ فَعَلَيْهِ كُفْرُهٗ ۚ وَمَنْ عَمِلَ صَالِحًا فَلِاَنْفُسِهِمْ يَمْهَدُوْنَ ﴿٤٤﴾

45. ఇది ఆయన (అల్లాహ్), తన అనుగ్రహంతో విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి ప్రతిఫలమివ్వటానికి.[26] నిశ్చయంగా ఆయన సత్యతిరస్కారులను ప్రేమించడు.

لِيَجْزِيَ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ مِنْ فَضْلِهٖ ۗ اِنَّهٗ لَا يُحِبُّ الْكٰفِرِيْنَ ﴿٤٥﴾

46. ఇక ఆయన సూచనలలో ఆయన గాలులను శుభవార్తలిచ్చేవిగా పంపి, మీకు తన కారుణ్యాన్ని రుచిచూపటం మరియు ఆయన ఆజ్ఞతో ఓడలను నడిపి, మిమ్మల్ని ఆయన అనుగ్రహాన్ని అన్వేషించనివ్వటం కూడా ఉన్నాయి. ఇవన్నీ, బహుశా మీరు కృతజ్ఞతలు చూపుతారేమోనని!

وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ يُّرْسِلَ الرِّيٰحَ مُبَشِّرٰتٍ وَّلِيُذِيْقَكُمْ مِّنْ رَّحْمَتِهٖ وَلِتَجْرِيَ الْفُلْكُ بِاَمْرِهٖ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿٤٦﴾

---

24. అల్లాహ్ (సు.తా.) దృష్టిలో సత్యధర్మం అంటే - అల్లాహ్ (సు.తా.)కు దాస్యం (ఇస్లాం) - మాత్రమే. చూడండి, **3:19**.

25. ఒకటి విశ్వాసులది, రెండవది సత్యతిరస్కారులది.

26. స్వర్గం పొందటానికి కేవలం విశ్వసించి సత్కార్యాలు చేయటమే సరిపోదు. దానికి అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం కూడా ఉండాలి. ఆయన (సు.తా.)యే సత్కార్యాల ప్రతి ఫలాన్ని ఎన్నోరెట్లు అధికంచేసి ఇస్తాడు.

47. మరియు వాస్తవానికి మేము నీకు పూర్వం కూడా, సందేశహరులను తమ తమ జాతివారి వద్దకు పంపాము.[27] వారు, వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకొని వచ్చారు. ఆ తరువాత కూడా నేరం చేసిన వారికి తగిన ప్రతీకారం[28] చేశాము. మరియు విశ్వాసులకు సహాయం చేయటం మా కర్తవ్యం.

وَلَقَدْ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ رُسُلًا اِلٰى قَوْمِهِمْ
فَجَآءُوْهُمْ بِالْبَيِّنٰتِ فَانْتَقَمْنَا مِنَ الَّذِيْنَ
اَجْرَمُوْا ۗ وَكَانَ حَقًّا عَلَيْنَا نَصْرُ
الْمُؤْمِنِيْنَ ﴿٤٧﴾

48. అల్లాహ్‌యే గాలులను పంపేవాడు, కావున అవి మేఘాలను పైకిఎత్తుతాయి, ఆ తరువాత ఆయన వాటిని తాను కోరినట్లు ఆకాశంలో వ్యాపింపజేస్తాడు. మరియు వాటిని ముక్కలు ముక్కలుగా చేసి, తరువాత వాటి మధ్య నుండి వర్షాన్ని కురిపిస్తాడు. ఆయన దానిని తన దాసులలో తాను కోరినవారిపై కురిపించగా వారు సంతోషపడతారు!

اَللّٰهُ الَّذِيْ يُرْسِلُ الرِّيٰحَ فَتُثِيْرُ سَحَابًا
فَيَبْسُطُهٗ فِى السَّمَآءِ كَيْفَ يَشَآءُ وَيَجْعَلُهٗ
كِسَفًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلٰلِهٖ ۚ فَاِذَآ
اَصَابَ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖۤ اِذَا هُمْ
يَسْتَبْشِرُوْنَ ﴿٤٨﴾

49. మరియు వాస్తవానికి, అది (వర్షం) కురువక ముందు వారు ఎంతో నిరాశచెంది ఉండే వారు.

وَاِنْ كَانُوْا مِنْ قَبْلِ اَنْ يُّنَزَّلَ عَلَيْهِمْ مِّنْ
قَبْلِهٖ لَمُبْلِسِيْنَ ﴿٤٩﴾

50. కావున (ఓ మానవుడా!) అల్లాహ్ కారుణ్యచిహ్నాలను చూడు: ఆయన నిర్జీవంగా ఉన్న భూమిలో ఏ విధంగా ప్రాణం పోస్తాడో! నిశ్చయంగా, ఇదేవిధంగా ఆయన (మరణానంతరం) మృతులకు కూడా ప్రాణంపోస్తాడు! మరియు ఆయన ప్రతిదీచేయగల సమర్థుడు.

فَانْظُرْ اِلٰۤى اٰثٰرِ رَحْمَتِ اللّٰهِ كَيْفَ يُحْيِ الْاَرْضَ
بَعْدَ مَوْتِهَا ۗ اِنَّ ذٰلِكَ لَمُحْيِ الْمَوْتٰى ۚ وَهُوَ عَلٰى
كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٥٠﴾

51. మరియు మేము గాలినిపంపితే, దాని నుండి వారి పంటలను పసుపుపచ్చగా మారిపోవటాన్ని చూసిన తరువాత వారు కృతఘ్నతకు లోనవుతారు (సత్యతిరస్కారులవుతారు).

وَلَئِنْ اَرْسَلْنَا رِيْحًا فَرَاَوْهُ مُصْفَرًّا لَّظَلُّوْا
مِنْۢ بَعْدِهٖ يَكْفُرُوْنَ ﴿٥١﴾

---

27. చూడండి, **10:74**.

28. అల్-ముంతఖిమ్(**81**) (సేకరించబడిన పదం): ***Avenger*** of evil, శిక్షించేవాడు. Retributor, ప్రతీకారం తీర్చుకునే, ప్రతీకారం చేసే, దుష్టులను శిక్షించే వాడు. చూడండి, **32:22**. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

فَإِنَّكَ لَا تُسْمِعُ الْمَوْتَىٰ وَلَا تُسْمِعُ الصُّمَّ الدُّعَاءَ
إِذَا وَلَّوْا مُدْبِرِينَ ﴿٥٢﴾

52. నిశ్చయంగా, నీవు (ఓ ము'హమ్మద్!) మృతులకు వినిపించలేవు. మరియు నీవు వెనుదిరిగిపోయే చెవిటి వారికి కూడా సందేశాన్ని వినిపించలేవు.

وَمَا أَنتَ بِهَادِ الْعُمْيِ عَن ضَلَالَتِهِمْ ۖ إِن تُسْمِعُ إِلَّا
مَن يُؤْمِنُ بِآيَاتِنَا فَهُم مُّسْلِمُونَ ﴿٥٣﴾

53. మరియు నీవు అంధులను, వారి మార్గభ్రష్టత్వం నుండి తప్పించి, వారికి మార్గదర్శకత్వం చేయలేవు. నీవు కేవలం విశ్వసించి, అల్లాహ్‌కు విధేయులు (ముస్లింలు) అయిన వారికి మాత్రమే మా సూచనలు వినిపించ గలవు.[29] **(3/8)**

اللَّهُ الَّذِي خَلَقَكُم مِّن ضَعْفٍ ثُمَّ جَعَلَ مِن
بَعْدِ ضَعْفٍ قُوَّةً ثُمَّ جَعَلَ مِن بَعْدِ قُوَّةٍ
ضَعْفًا وَشَيْبَةً ۚ يَخْلُقُ مَا يَشَاءُ ۖ
وَهُوَ الْعَلِيمُ الْقَدِيرُ ﴿٥٤﴾

54. * అల్లాహ్‌యే మిమ్మల్ని బలహీన స్థితిలో పుట్టించిన వాడు. మళ్ళీ ఆ బలహీన స్థితి తరువాత మీకు బలాన్ని ఇచ్చాడు. ఆ బలం తరువాత మళ్ళీ మిమ్మల్ని బలహీనులుగా, ముసలివారిగా చేశాడు. ఆయన తాను కోరింది సృష్టిస్తాడు. మరియు కేవలం ఆయనే సర్వజ్ఞుడు సర్వసమర్థుడు.

وَيَوْمَ تَقُومُ السَّاعَةُ يُقْسِمُ الْمُجْرِمُونَ مَا لَبِثُوا
غَيْرَ سَاعَةٍ ۚ كَذَٰلِكَ كَانُوا يُؤْفَكُونَ ﴿٥٥﴾

55. మరియు ఆ ఘడియ[30] సంభవించిన రోజు, అపరాధులు, ప్రమాణం చేస్తూ: "మేము ఒక ఘడియ సేపు కంటే ఎక్కువ కాలం (ప్రపంచంలో) ఉండలేదు"అని అంటారు. ఇదేవిధంగా వారు (ప్రాపంచిక జీవితంలో) భ్రమలో ఉండేవారు.[31]

وَقَالَ الَّذِينَ أُوتُوا الْعِلْمَ وَالْإِيمَانَ لَقَدْ
لَبِثْتُمْ فِي كِتَابِ اللَّهِ إِلَىٰ يَوْمِ الْبَعْثِ ۖ فَهَٰذَا
يَوْمُ الْبَعْثِ وَلَٰكِنَّكُمْ كُنتُمْ لَا تَعْلَمُونَ ﴿٥٦﴾

56. మరియు జ్ఞానం మరియు విశ్వాసం అనుగ్రహింపబడినవారు ఇలా అంటారు: "వాస్తవానికి అల్లాహ్ మూలగ్రంథం[32] ప్రకారం మీరు పునరుత్థానదినంవరకు (ఇహలోకంలో)

---

29. ఇటువంటి ఆయత్‌లకు చూడండి, **27:80-81**.

30. ఆ ఘడియ అంటే పునరుత్థాన ఘడియ. అదే ఈ లోకపు ఆఖరు ఘడియ.

31. చూడండి, **10:45, 17:52**.

32. కితాబిల్లాహి: అంటే అల్లాహ్ వ్రాసి ఉంచిన లౌ'హె మ'హ్ఫూ"జ్, మూల గ్రంథం.

ఉంటిరి. ఇక ఇదే ఆ పునరుత్థానదినం, కాని నిశ్చయంగా! మీరిది తెలుసుకోలేక పోయారు.''

فَيَوْمَئِذٍ لَّا يَنفَعُ الَّذِينَ ظَلَمُوا مَعْذِرَتُهُمْ وَلَا هُمْ يُسْتَعْتَبُونَ ﴿٥٧﴾

57. కనుక ఆ రోజు దుర్మార్గులకు, వారి సాకులు ఏ మాత్రం ప్రయోజనకరం కావు మరియు వారికి తమను తాము సరిదిద్దుకొనే అవకాశం కూడా ఇవ్వబడదు.

وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِي هَٰذَا الْقُرْآنِ مِن كُلِّ مَثَلٍ ۚ وَلَئِن جِئْتَهُم بِآيَةٍ لَّيَقُولَنَّ الَّذِينَ كَفَرُوا إِنْ أَنتُمْ إِلَّا مُبْطِلُونَ ﴿٥٨﴾

58. మరియు వాస్తవానికి, మేము ఈ ఖుర్ఆన్‌లో ప్రజలకు, ప్రతిఒక్క విషయపు ఉపమానాన్ని బోధించాము.[33] అయినా నీవు వారివద్దకు ఏ అద్భుత సూచన (ఆయత్) తెచ్చినా, వారిలో సత్యతిరస్కారులైన వారు ఇలా అంటారు: ''మీరు కేవలం బూటకాలే పలుకుతున్నారు.''

كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ قُلُوبِ الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٥٩﴾

59. ఈ విధంగా, అల్లాహ్ జ్ఞానహీనుల హృదయాల మీద ముద్రవేస్తాడు.[34]

فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ ۖ وَلَا يَسْتَخِفَّنَّكَ الَّذِينَ لَا يُوقِنُونَ ﴿٦٠﴾

60. కావున నీవు సహనంవహించు! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం! కావున విశ్వాసహీనులు నిన్ను వ్యాకుల పరచరాదు సుమా!

*****

---

33. చూడండి, **39:27**.

34. చూడండి, **2:7**.

***

31. సూరహ్ లుఖ్మాన్

سُوْرَةُ لُقْمَانَ

ఇంతకు ముందు సూరహ్‌వలే ఈ సూరహ్ కూడా మధ్య మక్కా కాలంలో, హిజ్రత్‌కు 6-7 సంవత్సరాలకు పూర్వం అవతరింపజేయబడింది. ఈ సమూహంలో ఇది మూడవది. ఇందులో 34 ఆయతులు ఉన్నాయి. దీనిపేరు 12-19 ఆయత్‌లలో నుండి తీసుకోబడింది. లుఖ్మాన్ ('అ.స.) ఒక మంచి జ్ఞానవంతుడు మరియు ప్రజ్ఞుడు.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

1. అలిఫ్-లామ్-మీమ్.[1]

الٓمّٓ ﴿١﴾

2. ఇవి వివేకంతో నిండిఉన్న గ్రంథ సూచనలు (ఆయాత్).

تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْحَكِيْمِ ﴿٢﴾

3. (ఇందులో) సజ్జనులకు[2] మార్గదర్శకత్వమూ మరియు కారుణ్యమూ ఉన్నాయి.

هُدًى وَّرَحْمَةً لِّلْمُحْسِنِيْنَ ﴿٣﴾

4. (వారికే) ఎవరైతే నమా'జ్‌ను స్థాపించి విధిదానం ('జకాత్) ఇస్తారో[3] మరియు పరలోక జీవితంమీద దృఢమైన నమ్మకం కలిగిఉంటారో;

الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ﴿٤﴾

5. అలాంటివారే, తమ ప్రభువు తరఫు నుండి (వచ్చిన) మార్గదర్శకత్వం మీద ఉన్నవారు. మరియు అలాంటివారే సాఫల్యం పొందేవారు.

اُولٰٓئِكَ عَلٰى هُدًى مِّنْ رَّبِّهِمْ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿٥﴾

6. మరియు మానవులలో కొందరు - జ్ఞానం లేక, వ్యర్థ కాలక్షేపం చేసే మాటలను కొని[4] -

وَمِنَ النَّاسِ مَنْ يَّشْتَرِيْ لَهْوَ الْحَدِيْثِ لِيُضِلَّ

---

1. ఈ అక్షరాలను ముఖ'త్త'ఆత్, అంటారు. వీటి అర్థం మరియు కొన్ని సూరాహ్‌ల ప్రారంభంలో ఇవి ఎందుకు వ్రాయబడ్డాయో కేవలం అల్లాహ్ (సు.తా.)కు మాత్రమే తెలుసు.
2. ము'హ్సినీన్, ము'హ్సిన్ (ఏ.వ.): దీనికి మూడు అర్థాలున్నాయి. (1) ఉపకారం చేసేవాడు; తన తల్లిదండ్రులకు, బంధువులకు, మొదలైనవారికి. (2) సత్కార్యాలు చేసేవాడు మరియు పాపాలనుండి దూరంగా ఉండేవాడు. (3) అల్లాహ్ (సు.తా.) యొక్క ఆరాధన - భక్తి, శ్రద్ధ, దైవభీతి మరియు ఏకాగ్రతతో - చేసేవాడు.
3. చూడండి, 2:2-4.
4. అంటే సంగీతం మరియు ఇతర వృథా మాటలలో, విషయాలలో కాలక్షేపం చేయడానికి వాడే వస్తువులు.

عَنْ سَبِيلِ اللَّهِ بِغَيْرِ عِلْمٍ ۖ وَيَتَّخِذَهَا هُزُوًا ۚ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ مُهِينٌ ﴿٦﴾

ప్రజలను అల్లాహ్ మార్గం నుండి తప్పించేవారున్నారు మరియు వారు దానిని (అల్లాహ్ మార్గాన్ని) పరిహాసం చేస్తుంటారు. అలాంటి వారికి అవమానకరమైన శిక్ష పడుతుంది.

وَإِذَا تُتْلَىٰ عَلَيْهِ آيَاتُنَا وَلَّىٰ مُسْتَكْبِرًا كَأَنْ لَمْ يَسْمَعْهَا كَأَنَّ فِي أُذُنَيْهِ وَقْرًا ۖ فَبَشِّرْهُ بِعَذَابٍ أَلِيمٍ ﴿٧﴾

7. అలాంటి వానికి, మా సూచనలు (ఆయాత్) వినిపింపజేసినప్పుడు, అతని రెండు చెవులలో చెవుడు ఉన్నట్లుగా, అతడు వాటిని విననేలేదన్నట్లుగా, అహంకారంతో మరలి పోతాడు.[5] వానికి అతి బాధాకరమైన శిక్ష పడుతుందనే వార్తను వినిపించు.

إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ جَنَّاتُ النَّعِيمِ ﴿٨﴾

8. నిశ్చయంగా, ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేస్తారో, వారి కొరకు పరమానందకరమైన స్వర్గవనాలుంటాయి.

خَالِدِينَ فِيهَا ۖ وَعْدَ اللَّهِ حَقًّا ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٩﴾

9. వారు, శాశ్వతంగా వాటిలో ఉంటారు. ఇది అల్లాహ్ యొక్క సత్యవాగ్దానం. మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

خَلَقَ السَّمَاوَاتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا ۖ وَأَلْقَىٰ فِي الْأَرْضِ رَوَاسِيَ أَنْ تَمِيدَ بِكُمْ وَبَثَّ فِيهَا مِنْ كُلِّ دَابَّةٍ ۚ وَأَنْزَلْنَا مِنَ السَّمَاءِ مَاءً فَأَنْبَتْنَا فِيهَا مِنْ كُلِّ زَوْجٍ كَرِيمٍ ﴿١٠﴾

10. మీరు చూస్తున్నారు కదా! ఆయన ఆకాశాలను స్థంభాలు లేకుండానే సృష్టించాడు.[6] మరియు భూమిలో పర్వతాలను నాటాడు, అది మీతోపాటు కదలకుండా ఉండాలని;[7] మరియు దానిలో ప్రతిరకమైన ప్రాణిని నివసింపజేశాడు. మరియు మేము ఆకాశం నుండి నీటిని కురిపించి, దానిలో రకరకాల శ్రేష్ఠమైన (పదార్థాలను)[8] ఉత్పత్తిచేశాము.

---

5. చూడండి, **23:66-67**.
6. చూడండి, **13:2**.
7. చూడండి, **16:15**.
8. 'జౌజిన్: అంటే ప్రతిరకమైన ధాన్యాలు మరియు ఫలాలు, (ము'హమ్మద్ జూనాగఢి). మరొక అర్థం: రకరకాల జీవరాశి, (నోబుల్ ఖుర్ఆన్). రెండూ సరైనవే. ఇంకా చూడండి, **26:7**.

هَٰذَا خَلْقُ اللَّهِ فَأَرُونِي مَاذَا خَلَقَ الَّذِينَ مِن
دُونِهِۦ ۚ بَلِ الظَّٰلِمُونَ فِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿١١﴾

11. ఇదంతా అల్లాహ్ సృష్టియే! ఇక ఆయన తప్ప ఇతరులు ఏమి సృష్టించారో నాకు చూపండి. అలాకాదు ఈ దుర్మార్గులు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడిఉన్నారు.

وَلَقَدْ ءَاتَيْنَا لُقْمَٰنَ الْحِكْمَةَ أَنِ اشْكُرْ لِلَّهِ ۚ وَمَن يَشْكُرْ
فَإِنَّمَا يَشْكُرُ لِنَفْسِهِۦ ۖ وَمَن كَفَرَ فَإِنَّ اللَّهَ غَنِيٌّ
حَمِيدٌ ﴿١٢﴾

12. మరియు నిశ్చయంగా, మేము లుఖ్మాన్‌కు వివేకాన్ని ప్రసాదించాము,[9] అతను అల్లాహ్‌కు కృతజ్ఞుడుగా ఉండాలని. మరియు ఎవడైతే ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతాడో, అతడు నిశ్చయంగా, తన మేలుకొరకే కృతజ్ఞతలు తెలుపుతాడు. మరియు కృతఘ్నుతకు పాల్పడినవాడు; నిశ్చయంగా అల్లాహ్ స్వయంసమృద్ధుడు, సర్వస్తోత్రాలకు అర్హుడని (తెలుసుకోవాలి).

وَإِذْ قَالَ لُقْمَٰنُ لِابْنِهِۦ وَهُوَ يَعِظُهُۥ يَٰبُنَيَّ لَا تُشْرِكْ بِاللَّهِ ۖ
إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ ﴿١٣﴾

13. మరియు (జ్ఞాపకంచేసుకోండి) లుఖ్మాన్ తన కుమారునికి హితబోధ చేస్తూ ఇలా అన్నాడు: "ఓ నా పుత్రుడా! అల్లాహ్‌కు సాటి (భాగస్వాములను) కల్పించకు. నిశ్చయంగా, అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించటం (బహుదైవారాధన) మహా దుర్మార్గము.

وَوَصَّيْنَا الْإِنسَٰنَ بِوَٰلِدَيْهِ حَمَلَتْهُ أُمُّهُۥ وَهْنًا عَلَىٰ
وَهْنٍ وَفِصَٰلُهُۥ فِي عَامَيْنِ أَنِ اشْكُرْ لِي وَلِوَٰلِدَيْكَ
إِلَيَّ الْمَصِيرُ ﴿١٤﴾

14. "మరియు (అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు): 'మేము మానవునకు తన తల్లిదండ్రుల యెడల మంచితనంతో మెలగటం విధిగాజేశాము. అతని తల్లి అతనిని బలహీనతపై బలహీనతను సహిస్తూ (తన గర్భంలో) భరిస్తుంది. మరియు ఆ బిడ్డ చనుపాలు మాన్పించే గడువు రెండు సంవత్సరాలు. నీవు నాకు మరియు నీ తల్లిదండ్రులకు కృతజ్ఞుడవై ఉండు. నీకు నా వైపునకేమరలి రావలసి ఉన్నది.[10]

---

9. లుఖ్మాన్ (అ.స.): ఒక మహా సత్పురుషుడు. అల్లాహ్ (సు.తా.) అతనికి (అ.స.) మంచి జ్ఞానం, దూరదృష్టి, దైవభీతి మరియు వివేచనాశక్తిని ప్రసాదించాడు.

10. చూడండి, 17:23-24.

وَإِنْ جَاهَدَاكَ عَلَىٰٓ أَنْ تُشْرِكَ بِي مَا لَيْسَ لَكَ بِهِۦ
عِلْمٌ فَلَا تُطِعْهُمَا ۖ وَصَاحِبْهُمَا فِي الدُّنْيَا مَعْرُوفًا ۖ
وَاتَّبِعْ سَبِيلَ مَنْ أَنَابَ إِلَيَّ ۚ ثُمَّ إِلَيَّ مَرْجِعُكُمْ
فَأُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿١٥﴾

15. " 'మరియు ఒకవేళ వారిరువురు - నీవు ఎరగని దానిని - నాకు (అల్లాహ్‌కు) భాగస్వామిగా చేర్చమని, నిన్ను బలవంతం చేస్తే, వారి మాటను నీవు ఏ మాత్రం వినకు.[11] మరియు ఇహలోక విషయాలలో ధర్మ సమ్మతమైన వాటిలో వారికి తోడుగా ఉండు. మరియు పశ్చాత్తాపంతో నా వైపుకు మరలేవాని మార్గాన్ని అనుసరించు. తరువాత మీరంతా నావైపునకే మరలి రావలసి ఉన్నది. అప్పుడు నేను మీరు చేసే కర్మలను గురించి మీకు తెలుపుతాను.'

يَا بُنَيَّ إِنَّهَا إِنْ تَكُ مِثْقَالَ حَبَّةٍ مِنْ خَرْدَلٍ
فَتَكُنْ فِي صَخْرَةٍ أَوْ فِي السَّمَاوَاتِ أَوْ فِي الْأَرْضِ
يَأْتِ بِهَا اللَّهُ ۚ إِنَّ اللَّهَ لَطِيفٌ خَبِيرٌ ﴿١٦﴾

16. "ఓ నా కుమారా! ఒక వేళ నీ కర్మ ఆవగింజంత ఉండి, అది ఒక పెద్ద రాతి బండలో గానీ, ఆకాశాలలో గానీ లేదా భూమిలో గానీ దాగివున్నా, అల్లాహ్ దానిని తప్పక (వెలుగులోకి) తెస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ ఎంతో సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసిన వాడు.

يَا بُنَيَّ أَقِمِ الصَّلَاةَ وَأْمُرْ بِالْمَعْرُوفِ وَانْهَ
عَنِ الْمُنْكَرِ وَاصْبِرْ عَلَىٰ مَا أَصَابَكَ ۖ إِنَّ ذَٰلِكَ
مِنْ عَزْمِ الْأُمُورِ ﴿١٧﴾

17. "ఓ నా కుమారా! నమా'జ్‌ను స్థాపించు మరియు ధర్మాన్ని ఆదేశించు మరియు అధర్మాన్ని నిషేధించు, ఆపదలో సహనం వహించు. నిశ్చయంగా, ఇవి *ఎంతో గట్టిగా* ఆజ్ఞాపించబడిన విషయాలు.[12]

وَلَا تُصَعِّرْ خَدَّكَ لِلنَّاسِ وَلَا تَمْشِ فِي الْأَرْضِ
مَرَحًا ۖ إِنَّ اللَّهَ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُورٍ ﴿١٨﴾

18. "మరియు నీ చెంపలను *గర్వంతో*, ప్రజల యెదుట ఉబ్బించకు.[13] మరియు భూమిపై అహంకారంతో నడవకు. నిశ్చయంగా, అల్లాహ్ డాంబికాలు చెప్పు కొని విర్రవీగే వాడంటే ఇష్టపడడు.

---

11. చూడండి, **29:8**.

12. వంకర అక్షరా (*Italics*)లలో ఉన్నది నోబుల్ ఖుర్ఆన్‌లో ఉన్న తాత్పర్యం.

13 . పైన ఉన్నది ముహమ్మద్ జూనాగఢీ గారి తాత్పర్యం. ఈ వాక్యపు తాత్పర్యం నోబుల్ ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "*ప్రజలతో ముఖం ప్రక్కకు త్రిప్పుకొని (చిట్లించుకొని) గర్వంతో మాట్లాడకు.*"

19. "మరియు నీ నడకలలో వినమ్రత పాటించు.[14] మరియు నీ స్వరాన్నితగ్గించు. నిశ్చయంగా, స్వరాలలో అన్నిటికంటే కరకైన (వినసొంపుకానిది) గాడిద స్వరమే!"

وَاقْصِدْ فِي مَشْيِكَ وَاغْضُضْ مِن صَوْتِكَ ۚ إِنَّ أَنكَرَ الْأَصْوَاتِ لَصَوْتُ الْحَمِيرِ ﴿١٩﴾

20. ఏమీ? ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సకల వస్తువులను వాస్తవానికి అల్లాహ్ మీకు ఉపయుక్తంగా చేశాడనీ[15] మరియు ఆయన బహిరంగం గానూ మరియు గోప్యం గానూ తన అనుగ్రహాలను, మీకు ప్రసాదించాడనీ, మీకు తెలియదా? మరియు ప్రజలలో కొందరు ఎలాంటి జ్ఞానం, మార్గదర్శకత్వం మరియు వెలుగు చూపే స్పష్టమైన గ్రంథం లేనిదే అల్లాహ్‌ను గురించి వాదులాడేవారున్నారు!

أَلَمْ تَرَوْا أَنَّ اللَّهَ سَخَّرَ لَكُم مَّا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ وَأَسْبَغَ عَلَيْكُمْ نِعَمَهُ ظَاهِرَةً وَبَاطِنَةً ۗ وَمِنَ النَّاسِ مَن يُجَادِلُ فِي اللَّهِ بِغَيْرِ عِلْمٍ وَلَا هُدًى وَلَا كِتَابٍ مُّنِيرٍ ﴿٢٠﴾

21. మరియు వారితో: "అల్లాహ్ అవతరింపజేసిన దానిని అనుసరించండి!" అని అన్నప్పుడు, వారు: "కాదు మా తండ్రి తాతలు నడిచిన మార్గాన్నే మేము అనుసరిస్తాము." అని అంటారు. ఏమీ? షైతాన్ వారిని భగభగమండే అగ్ని వైపునకు ఆహ్వానిస్తున్నప్పటికీ, (వారు అలాంటి మార్గాన్నే అనుసరిస్తారా)?[16] (1/2)

وَإِذَا قِيلَ لَهُمُ اتَّبِعُوا مَا أَنزَلَ اللَّهُ قَالُوا بَلْ نَتَّبِعُ مَا وَجَدْنَا عَلَيْهِ آبَاءَنَا ۚ أَوَلَوْ كَانَ الشَّيْطَانُ يَدْعُوهُمْ إِلَىٰ عَذَابِ السَّعِيرِ ﴿٢١﴾

22. * ఎవడైతే, తన ముఖాన్ని (తనను తాను) అల్లాహ్‌కు సమర్పించుకొని[17] సజ్జనుడై ఉంటాడో, అలాంటి వాడు నిస్సందేహంగా దృఢమైన ఆధారాన్ని పట్టుకున్నవాడే! మరియు సకల వ్యవహారాల ముగింపు (తీర్పు) అల్లాహ్ వద్దనే ఉంది.

وَمَن يُسْلِمْ وَجْهَهُ إِلَى اللَّهِ وَهُوَ مُحْسِنٌ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقَىٰ ۗ وَإِلَى اللَّهِ عَاقِبَةُ الْأُمُورِ ﴿٢٢﴾

---

14. చూడండి, 25:63.
15. చూడండి, 14:32-33.
16. చూడండి, 2:14 మరియు 15:17.
17. చూడండి, 2:112.

23. మరియు సత్యాన్ని తిరస్కరించేవాని, తిరస్కారం నిన్ను దుఃఖానికి గురిచేయ కూడదు. వారందరి మరలింపు మా వైపునకే ఉంది; అప్పుడు మేము వారు చేసిన కర్మలను వారికి తెలుపుతాము. నిశ్చయంగా, అల్లాహ్‌కు హృదయాలలో ఉన్న విషయాలు సైతం బాగా తెలుసు.

وَمَنْ كَفَرَ فَلَا يَحْزُنْكَ كُفْرُهٗ ۗ اِلَيْنَا مَرْجِعُهُمْ
فَنُنَبِّئُهُمْ بِمَا عَمِلُوْا ۗ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِذَاتِ
الصُّدُوْرِ ﴿٢٣﴾

24. మేము వారిని కొంతకాలం సుఖాలను అనుభవించనిస్తాము. ఆ తరువాత మేము వారిని కఠినమైన శిక్ష వైపుకు త్రోస్తాము.

نُمَتِّعُهُمْ قَلِيْلًا ثُمَّ نَضْطَرُّهُمْ اِلٰى عَذَابٍ غَلِيْظٍ ﴿٢٤﴾

25. ఒకవేళ మీరు వారిని: "ఆకాశాలనూ మరియు భూమినీ సృష్టించింది ఎవరు?" అని అడిగితే! వారు నిస్సంకోచంగా అంటారు: "అల్లాహ్!" అని. వారితో అను: "సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే!" కాని వారిలో చాలా మందికి ఇది తెలియదు.

وَلَئِنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
لَيَقُوْلُنَّ اللّٰهُ ۗ قُلِ الْحَمْدُ لِلّٰهِ ۗ بَلْ اَكْثَرُهُمْ
لَا يَعْلَمُوْنَ ﴿٢٥﴾

26. ఆకాశాలలో మరియు భూమిలో నున్న సమస్తమూ అల్లాహ్‌కే చెందుతుంది. నిశ్చయంగా, అల్లాహ్! కేవలం ఆయనే సర్వసంపన్నుడు, సర్వస్తోత్రాలకు అర్హుడు.

لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ اِنَّ اللّٰهَ هُوَ
الْغَنِيُّ الْحَمِيْدُ ﴿٢٦﴾

27. ఒకవేళ వాస్తవానికి, భూమిలో ఉన్న వృక్షాలన్నీ కలములై ఈ సముద్రం మరియు దానితో పాటు అటువంటి ఏడు సముద్రాల (నీళ్ళంతా) సిరాగా ఉన్నా, అల్లాహ్ మాటలు (సూచనలు వ్రాయటానికి) పూర్తికావు. నిశ్చయంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.[18]

وَلَوْ اَنَّمَا فِى الْاَرْضِ مِنْ شَجَرَةٍ اَقْلَامٌ وَّالْبَحْرُ
يَمُدُّهٗ مِنْۢ بَعْدِهٖ سَبْعَةُ اَبْحُرٍ مَّا نَفِدَتْ
كَلِمٰتُ اللّٰهِ ۗ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿٢٧﴾

28. మీ అందరినీ సృష్టించటం మరియు తిరిగి (సజీవులుగా) లేపటం ఆయనకు ఒక మానవుణ్ణి (సృష్టించి, తిరిగిలేపడం వంటిదే). నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

مَا خَلْقُكُمْ وَلَا بَعْثُكُمْ اِلَّا كَنَفْسٍ وَّاحِدَةٍ ۗ
اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ﴿٢٨﴾

---

18. ఇటువంటి ఆయత్‌కు చూడండి, **18:109**.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ يُولِجُ اللَّيْلَ فِي النَّهَارِ وَيُولِجُ النَّهَارَ
فِي اللَّيْلِ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ كُلٌّ يَجْرِي إِلَىٰ
أَجَلٍ مُسَمًّى وَأَنَّ اللَّهَ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿٢٩﴾

29. ఏమీ? నీకు తెలియదా (చూడటం లేదా)? నిశ్చయంగా, అల్లాహ్ రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేస్తున్నాడని మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింపజేస్తున్నాడని.[19] మరియు సూర్యుణ్ణి మరియు చంద్రుణ్ణి నియమ బద్ధులుగా చేసి ఉంచాడనీ ప్రతిఒక్కటీ ఒక నిర్ణీతకాలంలో మరియు (పరిధిలో) తిరుగుతూ ఉంటాయనీ[20] మరియు నిశ్చయంగా మీరు చేసేదంతా అల్లాహ్ ఎరుగునని?

ذَٰلِكَ بِأَنَّ اللَّهَ هُوَ الْحَقُّ وَأَنَّ مَا يَدْعُونَ مِنْ دُونِهِ
الْبَاطِلُ وَأَنَّ اللَّهَ هُوَ الْعَلِيُّ الْكَبِيرُ ﴿٣٠﴾

30. ఇదంతా ఎందుకంటే! నిశ్చయంగా అల్లాహ్, కేవలం ఆయనే సత్యం. మరియు ఆయనను వదలి వారు ఆరాధించేవన్నీ అసత్యాలు మరియు నిశ్చయంగా అల్లాహ్! కేవలం ఆయనే మహోన్నతుడు, మహనీయుడు (గొప్పవాడు).

أَلَمْ تَرَ أَنَّ الْفُلْكَ تَجْرِي فِي الْبَحْرِ بِنِعْمَتِ اللَّهِ
لِيُرِيَكُمْ مِنْ آيَاتِهِ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِكُلِّ صَبَّارٍ
شَكُورٍ ﴿٣١﴾

31. ఏమీ? నీకు తెలియదా? మీకు కొన్ని సూచనలను తెలుపటానికి, అల్లాహ్ అనుగ్రహంతో, ఓడ సముద్రంలో పయనం చేస్తున్నదనీ? నిశ్చయంగా, ఇందులో సహనం వహించే ప్రతివానికి, కృతజ్ఞునికి, ఎన్నో సూచనలున్నాయి.

وَإِذَا غَشِيَهُمْ مَوْجٌ كَالظُّلَلِ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ
الدِّينَ فَلَمَّا نَجَّاهُمْ إِلَى الْبَرِّ فَمِنْهُمْ
مُقْتَصِدٌ وَمَا يَجْحَدُ بِآيَاتِنَا إِلَّا كُلُّ خَتَّارٍ كَفُورٍ ﴿٣٢﴾

32. మరియు వారిని సముద్రపు అల, మేఘంగా క్రమ్ముకున్నప్పుడు, వారు పరిపూర్ణ భక్తితో అల్లాహ్‌నే వేడుకుంటారు. కాని ఆయన వారిని రక్షించి ఒడ్డుకు చేర్చిన తరువాత వారిలో కొందరు (విశ్వాస అవిశ్వాసాల) మధ్య ఆగి పోతారు.[21] మరియు మా సూచనలను, కేవలం విశ్వాసఘాతకులు, కృతఘ్నులైన వారు మాత్రమే, తిరస్కరిస్తారు.

---

19. అంటే చలికాలంలో రాత్రి పెద్దదై పగలు చిన్నదవటం మరియు వేసవి కాలంలో పగలు పెద్దదయి రాత్రి చిన్నదవటం.

20. ఈ నిర్ణీతకాలం, పునరుత్థానదినం కావచ్చు లేక అవి తమ పరిధిలో ఒకసారి చుట్టు తిరిగి మరల మొదటి స్థానానికి వచ్చుటకు పట్టే కాలం కావచ్చు.

21. చూడండి, 17:67 మరియు 29:65.

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُوا۟ رَبَّكُمْ وَٱخْشَوْا۟ يَوْمًا لَّا يَجْزِى وَالِدٌ عَن وَلَدِهِۦ وَلَا مَوْلُودٌ هُوَ جَازٍ عَن وَالِدِهِۦ شَيْـًٔا ۚ إِنَّ وَعْدَ ٱللَّهِ حَقٌّ ۖ فَلَا تَغُرَّنَّكُمُ ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَا وَلَا يَغُرَّنَّكُم بِٱللَّهِ ٱلْغَرُورُ ﴿٣٣﴾

33. ఓ మానవులారా! మీ ప్రభువునందే భయభక్తులు కలిగి ఉండండి, మరియు ఆ దినానికి భయపడండి, (ఏనాడైతే) తండ్రి తన కుమారునికి నష్టపరిహారం చెల్లించలేడో మరియు ఏ కుమారుడు కూడా తన తండ్రికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేడో! నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం! కావున ఈ ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసానికి గురిచేయనివ్వకూడదు. మరియు ఆ వంచకుణ్ణి (షైతానును) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో వంచనకు గురిచేయ నివ్వకూడదు సుమా!

إِنَّ ٱللَّهَ عِندَهُۥ عِلْمُ ٱلسَّاعَةِ وَيُنَزِّلُ ٱلْغَيْثَ وَيَعْلَمُ مَا فِى ٱلْأَرْحَامِ ۖ وَمَا تَدْرِى نَفْسٌ مَّاذَا تَكْسِبُ غَدًا ۖ وَمَا تَدْرِى نَفْسٌۢ بِأَىِّ أَرْضٍ تَمُوتُ ۚ إِنَّ ٱللَّهَ عَلِيمٌ خَبِيرٌۢ ﴿٣٤﴾

34. నిశ్చయంగా, ఆ (అంతిమ) ఘడియ జ్ఞానం, కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. మరియు ఆయనే వర్షం కురిపించేవాడు మరియు గర్భాలలో ఉన్నదాని విషయం తెలిసినవాడు. మరియు తాను రేపు ఏమి సంపాదిస్తాడో, ఏ మానవుడు కూడా ఎరుగడు. మరియు ఏ మానవుడు కూడా తాను ఏ భూభాగంలో మరణిస్తాడో కూడా ఎరుగడు.[22] నిశ్చయంగా, అల్లాహ్ మాత్రమే సర్వజ్ఞుడు, సమస్తం తెలిసినవాడు (ఎరిగినవాడు).

*****

22. పై ఐదు అగోచర విషయాల జ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది అవి: (**1**) అంతిమ ఘడియ సమయం, (**2**) వర్షం వచ్చే సమయం, (**3**) మాతృ గర్భంలో ఉన్నదాని గతి, (**4**) రేపు సంభవించబోయే విషయం మరియు (**5**) మానవుని మరణ స్థానం (సహీహ్ బుఖారీ).

***

32. సూరహ్ అస్-సజ్దహ్

سُوْرَةُ السَّجْدَةِ

అస్-సజ్దహ్: సాష్టాంగం. ఇది చివరి మక్కా సూరాహ్‌లలోనిది. సూరహ్ అల్ ము'మినూన్ (23) తరువాత అవతరింపజేయబడింది. దీనిపేరు 15వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది సూరహ్ అల్ 'అంకబూత్ (29)తో మొదలైన నాల్గు సూరాహ్‌లలో 4 వది, చివరిది. దైవప్రవక్త ('స'అస) జుము'అహ్ రోజు ఫజ్ర్ నమా'జ్‌లో మొదటి రక'అత్‌లో ఈ సూరహ్ మరియు రెండవ రక'అత్‌లో సూరహ్ అల్ ఇన్సాన్ (76), చదివేవారు, (బు'ఖారీ, ముస్లిం). దైవప్రవక్త ('స'అస) రాత్రి నిద్రపోయే ముందు ఈ సూరహ్ మరియు సూరహ్ అల్ ముల్క్ (67) చదివేవారు, (తిర్మి'జీ' 892; అ'హ్మద్ 3/340). ఇందులో 30 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

الٓمّٓ ①

1. అలిఫ్-లామ్-మీమ్.

تَنْزِيْلُ الْكِتٰبِ لَا رَيْبَ فِيْهِ مِنْ رَّبِّ الْعٰلَمِيْنَ ②

2. నిస్సంకోచంగా, ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వలోకాల ప్రభువు తరఫు నుండియే ఉంది.

اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ۚ بَلْ هُوَ الْحَقُّ مِنْ رَّبِّكَ لِتُنْذِرَ قَوْمًا مَّآ اَتٰىهُمْ مِّنْ نَّذِيْرٍ مِّنْ قَبْلِكَ لَعَلَّهُمْ يَهْتَدُوْنَ ③

3. ఏమీ? వారు (అవిశ్వాసులు): "ఇతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు." అని అంటున్నారా?[1] అలాకాదు! వాస్తవానికి ఇది నీ ప్రభువు తరఫునుండి వచ్చిన సత్యం. నీకు పూర్వం హెచ్చరించే వారెవ్వరూ రాని జాతి వారికి నీవు హెచ్చరికచేయటానికి, బహుశా వారు మార్గదర్శకత్వం పొందుతారేమోనని!

اَللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ؕ مَا لَكُمْ مِّنْ دُوْنِهٖ مِنْ وَّلِيٍّ وَّلَا شَفِيْعٍ ؕ اَفَلَا تَتَذَكَّرُوْنَ ④

4. అల్లాహ్, ఆయనే ఆకాశాలను భూమిని మరియు వాటిమధ్య ఉన్నదంతా ఆరుదినములలో(అయ్యామ్‌లలో)[2] సృష్టించాడు ఆ తరువాత సింహాసనాన్ని('అర్ష్‌ను) అధిష్టించాడు. ఆయన తప్ప మీకు మరొక సంరక్షకుడు గానీ, సిఫారసు చేసేవాడు గానీ ఎవ్వడూ లేడు; అయినా మీరు హితబోధ గ్రహించరా?

---

1. అలాంటప్పుడు వారిని ఇలాంటి గ్రంథాన్ని రచించి తెమ్మను? అనే ప్రశ్నకు చూడండి, 17:88, 52:34. ఇలాంటి 10 సూరాహ్‌లనైనా రచించి తెమ్మను? అనే ప్రశ్నకు, 11:13. ఇలాంటి ఒక్క సూరహ్‌నైనా రచించి తెమ్మను? అనే ప్రశ్నకు, 2:23, 10:38.
2. చూడండి, 7:54 వ్యాఖ్యానం 22.

يُدَبِّرُ الْأَمْرَ مِنَ السَّمَآءِ إِلَى الْأَرْضِ ثُمَّ يَعْرُجُ إِلَيْهِ فِي يَوْمٍ كَانَ مِقْدَارُهُ أَلْفَ سَنَةٍ مِّمَّا تَعُدُّونَ ﴿٥﴾

5. ఆయనే ఆకాశంనుండి భూమివరకు ప్రతి వ్యవహారాన్ని నడిపిస్తున్నాడు; తరువాత అంతా ఒకే దినమున,[3] ఆయన వద్దకు పోయి చేరుతుంది; దాని (ఆ దినపు) పరిమాణం మీ లెక్క ప్రకారం వేయిసంవత్సరాలు.

ذَٰلِكَ عَالِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ الْعَزِيزُ الرَّحِيمُ ﴿٦﴾

6. ఆయన(అల్లాహ్)యే అగోచర మరియు గోచర విషయాల జ్ఞానం గలవాడు, సర్వశక్తిమంతుడు, అపార కరుణాప్రదాత.

الَّذِي أَحْسَنَ كُلَّ شَيْءٍ خَلَقَهُ وَبَدَأَ خَلْقَ الْإِنسَانِ مِن طِينٍ ﴿٧﴾

7. ఆయన తాను సృష్టించిన ప్రతిదానిని ఉత్తమరీతిలో చేశాడు. మరియు మానవ సృష్టిని మట్టితో ప్రారంభించాడు.[4]

ثُمَّ جَعَلَ نَسْلَهُ مِن سُلَالَةٍ مِّن مَّآءٍ مَّهِينٍ ﴿٨﴾

8. తరువాత అతని సంతతిని ఒక అధమమైన ద్రవపదార్థపుసారంతో (వీర్యంతో) చేశాడు.

ثُمَّ سَوَّاهُ وَنَفَخَ فِيهِ مِن رُّوحِهِ وَجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْأَبْصَارَ وَالْأَفْئِدَةَ قَلِيلًا مَّا تَشْكُرُونَ ﴿٩﴾

9. ఆ తరువాత, అతనిని యుక్తమైన రూపంలో తీర్చిదిద్ది, అతనిలో తన (నుండి) ప్రాణం (ఆత్మ) ఊదాడు.[5] మరియు మీకు వినేశక్తిని, చూసేశక్తిని మరియు హృదయాలను (అర్థంచేసుకునే శక్తిని) ఇచ్చాడు. (అయినా) మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది చాలా తక్కువ!

وَقَالُوا أَإِذَا ضَلَلْنَا فِي الْأَرْضِ أَإِنَّا لَفِي خَلْقٍ جَدِيدٍ ۚ بَلْ هُم بِلِقَاءِ رَبِّهِمْ كَافِرُونَ ﴿١٠﴾

10. మరియు వారు (అవిశ్వాసులు) అంటున్నారు: "ఏమీ? మేము నశించి, మట్టిలో కలిసిపోయినా, మేము మళ్ళీ క్రొత్తగా సృష్టించ బడతామా?" అది కాదు! వారు తమ ప్రభువుతో కాబోయే సమావేశాన్ని తిరస్కరిస్తున్నారు.[6] (**5/8**)

---

3. అంటే ఇది పునరుత్థానదినం అని, కొందరు వ్యాఖ్యాతలు బోధించారు. అది చాలా కష్టతరమైన దినం కావటం వల్ల వేయి సంవత్సరాలవలే కనిపిస్తుంది. చూడండి, **22:47**లో కూడా: "..మరియు నిశ్చయంగా, నీ ప్రభువు వద్ద ఒక్క దినం, మీ లెక్కల ప్రకారం వేయి సంవత్సరాలకు సమానమైనది." అని ఉంది. కాని **70:4**లో:"యాభై వేల సంవత్సరాలకు సమానమైన (ప్రమాణంగల) ఒక రోజులో, దేవదూతలు మరియు ఆత్మ (జిబ్రీల్ 'అ.స.) ఆయన (సు.తా.) వద్దకు అధిరోహిస్తారు." అని, ఉంది. అంటే వారు అంత తీవ్రంగా ప్రయాణం చేస్తారన్నమాట.

4. చూడండి, **23:12**.

5. చూడండి, **15:29, 38:72**.

6. చూడండి, **13:5**.

قُلْ يَتَوَفّٰىكُمْ مَّلَكُ الْمَوْتِ الَّذِيْ وُكِّلَ بِكُمْ ثُمَّ اِلٰى رَبِّكُمْ تُرْجَعُوْنَ ﴿١١﴾

11. * వారితో ఇలా అను: "మీపై నియమించబడిన మృత్యుదూత మీ ప్రాణం తీస్తాడు. ఆ తరువాత మీరు మీ ప్రభువు వద్దకు మరలింపబడతారు."

وَلَوْ تَرٰٓى اِذِ الْمُجْرِمُوْنَ نَاكِسُوْا رُءُوْسِهِمْ عِنْدَ رَبِّهِمْ ۭ رَبَّنَآ اَبْصَرْنَا وَسَمِعْنَا فَارْجِعْنَا نَعْمَلْ صَالِحًا اِنَّا مُوْقِنُوْنَ ﴿١٢﴾

12. మరియు (పునరుత్థాన దినమున) ఈ అపరాధులు, తమ ప్రభువు సమక్షంలో, ఏ విధంగా తమ తలలు వంచుకొని నిలబడి ఉంటారో, నీవు చూడగలిగితే! వారు: "ఓ మా ప్రభూ! మేమిప్పుడు చూశాము మరియు విన్నాము, కావున మమ్మల్ని తిరిగి (భూలోకానికి) పంపించు. మేము సత్కార్యాలు చేస్తాము, నిశ్చయంగా, మాకు ఇప్పుడు నమ్మకం కలిగింది." అని అంటారు.

وَلَوْ شِئْنَا لَاٰتَيْنَا كُلَّ نَفْسٍ هُدٰىهَا وَلٰكِنْ حَقَّ الْقَوْلُ مِنِّيْ لَاَمْلَئَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿١٣﴾

13. మరియు, మేము కోరినట్లయితే, ప్రతి వ్యక్తికి (ఆత్మకు) దాని మార్గదర్శకత్వం చేసి ఉండేవారము.[7] కాని, నేను: "నిశ్చయంగా జిన్నాతులు మరియు మానవులందరితో నరకాన్ని నింపివేస్తాను." అని పలికిన, నా మాట సత్యమయ్యింది.[8]

فَذُوْقُوْا بِمَا نَسِيْتُمْ لِقَاۗءَ يَوْمِكُمْ هٰذَا ۚ اِنَّا نَسِيْنٰكُمْ وَذُوْقُوْا عَذَابَ الْخُلْدِ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿١٤﴾

14. కావున మీరు మీయొక్క ఈనాటి సమావేశాన్ని మరచిపోయిన దాని ఫలితాన్ని రుచిచూడండి. నిశ్చయంగా, మేము కూడా మిమ్మల్ని మరచిపోయాము. మరియు మీరు మీ కర్మల ఫలితమైన ఈ శాశ్వత శిక్షను రుచి చూడండి!

اِنَّمَا يُؤْمِنُ بِاٰيٰتِنَا الَّذِيْنَ اِذَا ذُكِّرُوْا بِهَا خَرُّوْا سُجَّدًا وَّسَبَّحُوْا بِحَمْدِ رَبِّهِمْ وَهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ۩ ﴿١٥﴾ السجدة

15. నిశ్చయంగా వారే, మా సూచనలు (ఆయాత్) వారికి బోధించినప్పుడు, వాటిని విశ్వసించి సాష్టాంగంలో (సజ్దాలో) పడి పోతారు మరియు తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతారు మరియు ఆయనను స్తుతిస్తారు మరియు వారెన్నడూ గర్వపడరు;۩

---

7. చూడండి, **26:4**. అల్లాహ్ (సు.తా.) ఎవ్వరినీ సన్మార్గం మీద ఉండటానికి బలవంతంచేయడు కాని మార్గదర్శకత్వంచేస్తాడు. దానిని అనుసరించనివాడు శిక్షకు గురిఅవుతాడు.

8. ఇటువంటి వాక్యాలకు చూడండి, **7:18** మరియు **11:119**.

16. వారు (రాత్రులలో) తమ ప్రక్కలను తమ పరుపుల నుండి దూరంచేసి, తమ ప్రభువును భయంతో మరియు ఆశతో వేడుకుంటారు[9] మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధినుండి ఖర్చుచేస్తారు.

تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ يَدْعُونَ رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ﴿١٦﴾

17. కాని వారికి, వారి కర్మల ఫలితంగా వారి కొరకు (పరలోకంలో) కళ్ళకు చలువనిచ్చే ఎటువంటి సామాగ్రి దాచిపెట్టబడిఉందో ఏ ప్రాణికీ తెలియదు.[10]

فَلَا تَعْلَمُ نَفْسٌ مَّا أُخْفِيَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٧﴾

18. ఏమీ? విశ్వాసి అయినవాడు (దైవభీతిలేని) అవిధేయునితో సమానుడా? (కాదు)! వారు సరిసమానులు కాలేరు.[11]

أَفَمَن كَانَ مُؤْمِنًا كَمَن كَانَ فَاسِقًا ۚ لَّا يَسْتَوُونَ ﴿١٨﴾

19. ఎవరైతే విశ్వసించి, సత్కార్యాలు చేస్తారో, వారికి వారి కర్మలకు ఫలితంగా, వారి ఆతిథ్యం కొరకు స్వర్గవనాలలో నివాసాలుంటాయి.

أَمَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ جَنَّاتُ الْمَأْوَىٰ نُزُلًا بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٩﴾

20. ఇక ఎవరైతే, విద్రోహవైఖరి అవలంబిస్తారో, వారి నివాసం నరకాగ్నియే. ప్రతిసారి వారు దానినుండి బయటపడటానికి ప్రయత్నించినపుడల్లా, వారందులోకి తిరిగి నెట్టబడతారు. మరియు వారితో ఇలా అనబడుతుంది: "మీరు తిరస్కరిస్తూ ఉండిన నరకాగ్ని శిక్షను చవిచూడండి."

وَأَمَّا الَّذِينَ فَسَقُوا فَمَأْوَاهُمُ النَّارُ ۖ كُلَّمَا أَرَادُوا أَن يَخْرُجُوا مِنْهَا أُعِيدُوا فِيهَا وَقِيلَ لَهُمْ ذُوقُوا عَذَابَ النَّارِ الَّذِي كُنتُم بِهِ تُكَذِّبُونَ ﴿٢٠﴾

21. మరియు ఆ పెద్ద శిక్షకు ముందు మేము (ఇహలోకంలో) వారికి సమీప శిక్షను రుచిచూపుతాము.[12] బహుశా, వారు (పశ్చాత్తాపపడి సత్కార్యాల వైపునకు) మరలి వస్తారేమోనని!

وَلَنُذِيقَنَّهُم مِّنَ الْعَذَابِ الْأَدْنَىٰ دُونَ الْعَذَابِ الْأَكْبَرِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢١﴾

---

9. రాత్రులలో లేచి తహజ్జుద్ (నఫిల్) నమాజులు చేస్తారు.

10. 'హదీస్' ఖుద్సీ: నేను నా పుణ్యాత్ములైన దాసులకొరకు స్వర్గంలో సిద్ధపరచి ఉంచిన వాటిని ఇంతవరకు ఏ కన్నూ చూడలేదు, ఏచెవీ వినలేదు మరియు ఏ మానవుడు కూడా వాటిని గురించి ఆలోచించలేడు, ('స'హీ'హ్ బు'ఖారీ మరియు 'స. ముస్లిం).

11. ఇటువంటి ఆయతులకు చూడండి, **45:21, 38:28, 59:20** మొదలైనవి.

12. చూడండి, **52:47**.

وَمَنۡ اَظۡلَمُ مِمَّنۡ ذُكِّرَ بِاٰيٰتِ رَبِّهٖ ثُمَّ اَعۡرَضَ عَنۡهَا ؕ اِنَّا مِنَ الۡمُجۡرِمِيۡنَ مُنۡتَقِمُوۡنَ ﴿۲۲﴾

22. మరియు తన ప్రభువు సూచనల (ఆయాత్‌ల) ద్వారా హితబోధ చేయబడిన తరువాత కూడా, వాటి నుండి విముఖుడయ్యే వానికంటే ఎక్కువ దుర్మార్గుడెవడు? నిశ్చయంగా, మేము అలాంటి అపరాధులకు ప్రతీకారం[13] చేసి తీరుతాము.

وَلَقَدۡ اٰتَيۡنَا مُوۡسَى الۡكِتٰبَ فَلَا تَكُنۡ فِىۡ مِرۡيَةٍ مِّنۡ لِّقَآئِهٖ وَجَعَلۡنٰهُ هُدًى لِّبَنِىۡۤ اِسۡرَآءِيۡلَ ۚ ﴿۲۳﴾

23. మరియు వాస్తవంగా, మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చాము. కావున, (ఓ ప్రవక్తా)! నీవు అతనిని (ఇస్రా' రాత్రిలో) కలుసుకోబోయే విషయాన్ని గురించి సందేహంలోపడకు.[14] మరియు మేము దానిని (తౌరాత్‌ను) ఇస్రాయీ'ల్ సంతతివారికి మార్గదర్శినిగా చేశాము.[15]

وَجَعَلۡنَا مِنۡهُمۡ اَٮِٕمَّةً يَّهۡدُوۡنَ بِاَمۡرِنَا لَمَّا صَبَرُوۡا ؕ وَكَانُوۡا بِاٰيٰتِنَا يُوۡقِنُوۡنَ ﴿۲۴﴾

24. మరియు మేము (ఇస్రాయీ'ల్ సంతతి) వారిలోనుండి కొందరిని నాయకులుగా చేశాము - వారు, వారికి మా ఆజ్ఞానుసారంగా మార్గదర్శకత్వం చేస్తూ ఉన్నారు - ఎంత వరకైతే వారు సహనం వహించి ఉన్నారో మరియు వారు మా ఆయాత్ (సూచనలను) నమ్ముతూ ఉన్నారో!

اِنَّ رَبَّكَ هُوَ يَفۡصِلُ بَيۡنَهُمۡ يَوۡمَ الۡقِيٰمَةِ فِيۡمَا كَانُوۡا فِيۡهِ يَخۡتَلِفُوۡنَ ﴿۲۵﴾

25. నిశ్చయంగా, నీ ప్రభువు, పునరుత్థాన దినమున, వారికున్న భేదాభి ప్రాయాలను గురించి వారిమధ్య తీర్పు చేస్తాడు.[16]

---

13. అల్-ముంతఖిమ్ (సేకరించబడిన పదం): ప్రతీకారం తీర్చుకునే, ప్రతీకారం చేసే, దుష్టులను శిక్షించే వాడు. చూడండి, **30:47**.

14. మహాప్రవక్త ('స'అస) మె'అరాజ్ రాత్రిలో మూసా ('అ.స.)ను కలుసుకున్నప్పుడు అతను, దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)కు, అల్లాహ్ (సు.తా.)ను వేడుకొని, నమా'జ్‌ల సంఖ్యను, తగ్గించుకోమని సలహా ఇచ్చిన విషయాన్ని ఈ ఆయత్ సూచిస్తుందని వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.

15. ఇక్కడ సంబోధన మూసా ('అ.స.)కు కూడా కావచ్చు.

16. చూడండి, **22:67-69**.

أَوَلَمْ يَهْدِ لَهُمْ كَمْ أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّنَ الْقُرُونِ يَمْشُونَ فِي مَسَاكِنِهِمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ ۖ أَفَلَا يَسْمَعُونَ ﴿٢٦﴾

26. ఏమీ? వీరికి పూర్వం అనేక తరాలను నాశనం చేసిన విషయం వీరికి మార్గదర్శకత్వం కాదా? వీరు, వారి నివాసస్థలాలలో తిరుగు తున్నారు కదా! నిశ్చయంగా ఇందులో ఎన్నో సూచన లున్నాయి. ఏమీ? వీరు వినటం లేదా?

أَوَلَمْ يَرَوْا أَنَّا نَسُوقُ الْمَاءَ إِلَى الْأَرْضِ الْجُرُزِ فَنُخْرِجُ بِهِ زَرْعًا تَأْكُلُ مِنْهُ أَنْعَامُهُمْ وَأَنفُسُهُمْ ۖ أَفَلَا يُبْصِرُونَ ﴿٢٧﴾

27. ఏమీ? వారు చూడటం లేదా? నిశ్చయంగా, మేము ఒక బంజరుభూమి వైపునకు నీళ్ళను (వర్షాన్ని)పంపి దానినుండి పైరును ఉత్పత్తి చేస్తే, దానిని వారి పశువులు మరియు వారూ తింటున్నారని. ఏమీ? వారిది గమనించటం (చూడటం) లేదా?

وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْفَتْحُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٢٨﴾

28. ఇంకా ఇలా అంటున్నారు: "మీరు సత్యవంతులే అయితే, ఆ తీర్పు ఎప్పుడు వస్తుందో చెప్పండి!"[17]

قُلْ يَوْمَ الْفَتْحِ لَا يَنفَعُ الَّذِينَ كَفَرُوا إِيمَانُهُمْ وَلَا هُمْ يُنظَرُونَ ﴿٢٩﴾

29. ఇలా అను: "ఆ తీర్పుదినం నాడు[18] సత్యతిరస్కారులు విశ్వసించగోరినా, అది వారికి ఏవిధంగానూ పనికిరాదు! మరియు వారికెలాంటి గడువుకూడా ఇవ్వబడదు."

فَأَعْرِضْ عَنْهُمْ وَانتَظِرْ إِنَّهُم مُّنتَظِرُونَ ﴿٣٠﴾

30. కావున నీవు వారితో విముఖుడవగు![19] మరియు వేచిఉండు, నిశ్చయంగా, వారు కూడా (ఆ దినంకొరకు) వేచిఉంటారు. **(3/4)**

*****

---

17. ఇక్కడ తీర్పు అంటే, ఆ తీర్పు దేనినైతే ముష్రిక్ ఖురైషులు తమ మీదికి తెమ్మని దైవప్రవక్త ('స'అస)ను హేళనతో అడిగేవారో. అంటే అల్లాహ్ (సు.తా.) శిక్ష.

18. ఇక్కడ తీర్పుదినం అంటే పునరుత్థాన దినం.

19. చూడండి, **6:106**.

***

33. సూరహ్ అల్-అ'హ్'జాబ్

سُورَةُ الأَحزَابِ

మదీనాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో 73 ఆయతులు ఉన్నాయి. దీనిపేరు 20 (9-27) ఆయత్‌లలో వివరించబడిన, షవ్వాల్ 5వ హిజ్రీలో జరిగిన తెగలవారి యుద్ధం పేరుతో ఇవ్వబడింది. ఆ యుద్ధం మరొక పేరు కందక యుద్ధం. 4వ హిజ్రీలో మదీనా నుండి వెళ్ళగొట్టబడిన బనూ-న'దీర్ తెగవారు ముష్రిక్ ఖురైషులను ప్రోత్సహించి, చుట్టు ప్రక్కల నున్న ముష్రిక్ తెగలైన బనూ-కినానా, బనూ-అసద్ మరియు బనూ-'గ'త్ఫాన్ వారినీ, ఇంకా ఇతరులను కలుపుకొని మదీనా నగరాన్నీ, అందులోఉన్న ఆ కాలపు చిన్న ముస్లిం సమాజాన్నీ పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో దాదాపు 12,000 యుద్ధవీరులను తీసుకొని మదీనాపై దండయాత్ర చేస్తారు.

2వ హిజ్రీ రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధంలో మక్కా ముష్రిక్‌లు ఓడి పారిపోతారు. 3వ హిజ్రీ షవ్వాల్‌లో ఉహుద్ వద్ద వారు ముస్లిములపై చేసిన దండయాత్రలో ముస్లింలకు హాని కలుగజేసినా, మదీనా నగరం వారి దాడినుండి కాపాడబడుతుంది.

కాబట్టి ఈ సారి వారు ఏవిధంగానైనా మదీనా వాసులైన ముస్లింలను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో ముస్లింలకు విరోధులైన అన్ని తెగలవారిని కలుపుకొని దాదాపు 12,000 యుద్ధవీరులతో, ఎంతో యుద్ధసామగ్రిని సిద్ధపరచుకొని వస్తారు. ఈ విషయం ముందుగానే తెలుసుకొని, దైవప్రవక్త ('స'అస) మదీనా నగరాన్ని ఏ విధంగానైనా కాపాడుకోదలుస్తారు. మదీనా చుట్టూ లావారాళ్ళు ఉన్నాయి. దక్షిణవైపు ఉన్న యూదు తెగ, బనూ-ఖురై''జహ్ వారితో ముస్లింల ఒప్పందం ఉంటుంది. కాబట్టి వారు, ఆ దిక్కునుండి శత్రువులను రానివ్వమంటారు. ఇక ఒకవైపు నుండి మాత్రమే శత్రువులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి దైవప్రవక్త ('స'అస) సల్మాన్ ఫార్సీ, (ర'ది.'అ.) సలహాతో ఆ వైపు ఒక పెద్ద కందకం త్రవ్విస్తారు. దాని వల్ల శత్రువులు మదీనాలోకి రాలేకపోతారు. కాని బనూ-న'దీర్ తెగవారి మాటలకు లోనై బనూ ఖురై''జా తెగవారు ముస్లింలతో చేసుకున్న ఒప్పందం త్రెంపుకుంటారు. కాని అల్లాహ్ (సు.తా.) అనుగ్రహంతో బనూ-ఖురై''జా మరియు బనూ-న'దీర్ తెగల మధ్య భేదాభిప్రాయాలు రావటం వల్ల బనూ-ఖురై''జా తెగవారు ముస్లింల మీద దాడిచేయరు. ముష్రిక్ ఖురైషులు మరియు వారితోపాటు వచ్చినవారు, దాదాపు మూడు వారాలు కందకపు అటువైపు ఉండి, ఆ తరువాత ఏంతో చల్లని తూఫాన్ గాలి ఎడతెగకుండా వీచటంవల్ల, దానికి తట్టుకోలేక వెనుదిరిగిపోతారు. ఈ విధంగా ఆ చిన్న ఇస్లాం సమాజం మరియు మదీనా నగరం అల్లాహ్ (సు.తా.) అనుగ్రహంతో కాపాడబడతాయి.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يٰۤاَيُّهَا النَّبِىُّ اتَّقِ اللّٰهَ وَلَا تُطِعِ الۡكٰفِرِيۡنَ
وَالۡمُنٰفِقِيۡنَ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيۡمًا حَكِيۡمًا ۙ ﴿۱﴾

1. * ఓ ప్రవక్తా! అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండు మరియు సత్య తిరస్కారుల మరియు కపటవిశ్వాసుల యొక్క అభిప్రాయాన్ని లక్ష్యపెట్టకు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేచనాపరుడు.

وَّاتَّبِعۡ مَا يُوۡحٰٓى اِلَيۡكَ مِنۡ رَّبِّكَ ؕ اِنَّ اللّٰهَ كَانَ
بِمَا تَعۡمَلُوۡنَ خَبِيۡرًا ۙ ﴿۲﴾

2. మరియు నీ ప్రభువు తరఫునుండి నీపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వ'హీని) మాత్రమే అనుసరించు. నిశ్చయంగా, అల్లాహ్ మీరు చేసేదంతా ఎరుగును.

وَّتَوَكَّلۡ عَلَى اللّٰهِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيۡلًا ﴿۳﴾

3. కావున అల్లాహ్‌పైననే నమ్మకం ఉంచుకో మరియు కార్యసాధకుడుగా అల్లాహ్ చాలు.

مَا جَعَلَ اللّٰهُ لِرَجُلٍ مِّنۡ قَلۡبَيۡنِ فِىۡ جَوۡفِهٖ ۚ وَمَا جَعَلَ
اَزۡوَاجَكُمُ الّٰٓـىِٴۡ تُظٰهِرُوۡنَ مِنۡهُنَّ اُمَّهٰتِكُمۡ ۚ وَمَا جَعَلَ
اَدۡعِيَآءَكُمۡ اَبۡنَآءَكُمۡ ؕ ذٰلِكُمۡ قَوۡلُكُمۡ بِاَفۡوَاهِكُمۡ ؕ وَاللّٰهُ
يَقُوۡلُ الۡحَـقَّ وَهُوَ يَهۡدِى السَّبِيۡلَ ﴿۴﴾

4. అల్లాహ్, ఏ వ్యక్తి ఎదలో కూడా రెండు హృదయాలు పెట్టలేదు. మరియు మీరు మీ భార్యలను, 'తల్లులు' అని పలికి, "జిహార్[1] చేసినంతటనే వారిని మీకు తల్లులుగా చేయలేదు. మరియు మీరు దత్త తీసుకొన్న వారిని మీ (కన్న) కుమారులుగా చేయలేదు. ఇవన్నీ మీరు మీ నోటితో పలికే మాటలు మాత్రమే! మరియు అల్లాహ్ సత్యం పలుకుతాడు మరియు ఆయన (ఋజు) మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

---

1. "జిహార్: అంటే భార్యను తల్లిగా ఎంచటం ఏ విధంగానైతే ఒక వక్షంలో రెండు హృదయాలు ఉండవో అదే విదంగా ఒక వ్యక్తికి ఇద్దరు తల్లులు ఉండరు. ఇద్దరు తండ్రులు కూడా ఉండరు. కావున ఇస్లాంకు ముందు, ముష్రికులు తమ భార్యను శిక్షించటానికి: "ఈ నాటి నుండి నేను నిన్ను తల్లిగా భావిస్తున్నాను." అని చెప్పి, ఆమెకు విడాకులివ్వకుండా తన ఇంట్లోనే ఉంచుకొని బాధించేవారు. ఇస్లాం దానిని నిషేధించింది. దత్తకుమారులు, మీ కుమారులు కారు. కాబట్టి వారిని వారి వాస్తవ తండ్రి పేరుతోనే కలిపి పిలవాలి అనే శాసనం కూడా ఇచ్చింది.

ادْعُوهُمْ لِآبَائِهِمْ هُوَ أَقْسَطُ عِندَ اللَّهِ ۚ فَإِن لَّمْ تَعْلَمُوا آبَاءَهُمْ فَإِخْوَانُكُمْ فِي الدِّينِ وَمَوَالِيكُمْ ۚ وَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ فِيمَا أَخْطَأْتُم بِهِ وَلَٰكِن مَّا تَعَمَّدَتْ قُلُوبُكُمْ ۚ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٥﴾

5. వారిని (మీ దత్తపిల్లలను), వారి (వాస్తవ) తండ్రుల పేర్లతోనే కలిపిపిలవండి.[2] అల్లాహ్ దృష్టిలో ఇదే న్యాయమైనది. ఒక వేళ వారి తండ్రులెవరో మీకు తెలియకపోతే, అపుడు వారు మీ ధార్మిక సోదరులు మరియు మీ స్నేహితులు.[3] మీరు ఈ విషయంలో (ఇంత వరకు) చేసిన పొరపాటు గురించి మీ కెలాంటి పాపం లేదు, కాని ఇక ముందు మీరు ఉద్దేశ్యపూర్వకంగా చేస్తే (పాపం) అవుతుంది. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

النَّبِيُّ أَوْلَىٰ بِالْمُؤْمِنِينَ مِنْ أَنفُسِهِمْ ۖ وَأَزْوَاجُهُ أُمَّهَاتُهُمْ ۗ وَأُولُو الْأَرْحَامِ بَعْضُهُمْ أَوْلَىٰ بِبَعْضٍ فِي كِتَابِ اللَّهِ مِنَ الْمُؤْمِنِينَ وَالْمُهَاجِرِينَ إِلَّا أَن تَفْعَلُوا إِلَىٰ أَوْلِيَائِكُم مَّعْرُوفًا ۚ كَانَ ذَٰلِكَ فِي الْكِتَابِ مَسْطُورًا ﴿٦﴾

6. విశ్వాసులకు (ముస్లింలకు), దైవప్రవక్త స్వయంగా తమకంటే కూడా ముఖ్యుడు.[4] మరియు అతని భార్యలు వారికి తల్లులు.[5] అల్లాహ్ గ్రంథం ప్రకారం రక్తసంబంధీకులు - ఇతర విశ్వాసుల మరియు వలస వచ్చిన వారి (ముహాజిరీన్) కంటే - ఒకరికొకరు ఎక్కువగా పరస్పర సంబంధం (హక్కులు) గలవారు. కాని! మీరు మీ స్నేహితులకు మేలు చేయగోరితే (అది వేరే విషయం)![6] వాస్తవానికి ఇదంతా గ్రంథంలో వ్రాయబడి వుంది.

---

2. అంటే వారు వారి వాస్తవతండ్రి పేరుతోనే పిలువబడాలి. దానితో వారి నిజ వ్యక్తిత్వం భద్రపరచబడుతుంది. వారిని మీ నిజ సంతానంగా పరిగణించకండి.

3. ఒకవేళ దత్తపుత్రుని వాస్తవతండ్రి పేరు తెలియకుంటే, వారు మీ ధార్మిక సోదరులు అట్టి పక్షంలో కూడా వారిని పోషించండి, కాని మీ పుత్రులుగా చేసుకొని మీ పేరు ఇవ్వకండి.

4. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'నేను, మీకు మీ తండ్రులకంటే, మీ సంతానం కంటే మరియు సర్వమానవుల కంటే ఎక్కువ ప్రీతిపాత్రుడనయ్యేంత వరకు మీరు నిజమైన విశ్వాసులు కాజాలరు!' (బు'ఖారీ ముస్లిం) - అనస్ (ర'ది.'అ.) కథనం.

5. దైవప్రవక్త ('స'అస) భార్యలు (ర'ది. 'అన్హుమ్‌లు) ముస్లింల తల్లులవంటి వారు. కాబట్టి ఈ ఆయత్ శాసనం ప్రకారం దైవప్రవక్త మరణం తరువాత, వారిని ఎవ్వరూ వివాహమాడరాదు. ఇంకా చూడండి **8:75**. అందులో విశ్వాసుల పరస్పర సహోదరత్వం తెలుపబడింది. మరియు ఈ ఆయత్‌లో ఒక విశ్వాసునికి, దైవప్రవక్త ('స'అస) మరియు అతని భార్యలు (ర'ది. 'అన్హుమ్‌లు), తల్లిదండ్రులవంటి వారు అని తెలుపబడింది.

6. చూడండి, **49:10** మరియు **8:75** దగ్గరి బంధువులు తప్ప ఇతరులు వారసులు కాలేరు.

7. మరియు (జ్ఞాపకం ఉంచుకో) వాస్తవానికి మేము ప్రవక్తలందరి నుండి వాగ్దానం తీసుకున్నాము మరియు నీతో (ఓ ముహమ్మద్), నూ'హ్‌తో, ఇబ్రాహీమ్‌తో, మూసాతో మరియు మర్యమ్ కుమారుడైన 'ఈసాతో కూడా! మరియు మేము వారందరి నుండి గట్టి వాగ్దానం తీసుకున్నాము.[7]

وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّينَ مِيثَاقَهُمْ وَمِنكَ وَمِن نُّوحٍ وَإِبْرَاهِيمَ وَمُوسَىٰ وَعِيسَى ابْنِ مَرْيَمَ ۖ وَأَخَذْنَا مِنْهُم مِّيثَاقًا غَلِيظًا ۝٧

8. ఇది సత్యవంతులను, వారి సత్యాన్ని గురించి ప్రశ్నించడానికి. మరియు ఆయన సత్యతిరస్కారుల కొరకు బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు.[8]

لِّيَسْأَلَ الصَّادِقِينَ عَن صِدْقِهِمْ ۚ وَأَعَدَّ لِلْكَافِرِينَ عَذَابًا أَلِيمًا ۝٨

9. ఓ విశ్వాసులారా! అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాన్ని జ్ఞాపకంచేసుకోండి. మీపైకి సైన్యాలు (దండెత్తి) వచ్చినపుడు, మేము వారిపైకి ఒక తుఫాను గాలిని మరియు మీకు కనబడని సైన్యాలను పంపాము.[9] మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا نِعْمَةَ اللَّهِ عَلَيْكُمْ إِذْ جَاءَتْكُمْ جُنُودٌ فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا وَجُنُودًا لَّمْ تَرَوْهَا ۚ وَكَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرًا ۝٩

10. వారు (మీ శత్రువులు) మీ మీదకు పైనుండి మరియు క్రిందినుండి (దండెత్తి) వచ్చినపుడు[10] మరియు మీ కళ్ళు (భయంతో) తిరిగిపోయి, మీ గుండెలు గొంతులోనికి వచ్చినపుడు, మీరు అల్లాహ్‌ను గురించి పలువిధాలుగా ఊహించసాగారు.

إِذْ جَاءُوكُم مِّن فَوْقِكُمْ وَمِنْ أَسْفَلَ مِنكُمْ وَإِذْ زَاغَتِ الْأَبْصَارُ وَبَلَغَتِ الْقُلُوبُ الْحَنَاجِرَ وَتَظُنُّونَ بِاللَّهِ الظُّنُونَا ۝١٠

11. అక్కడ (ఆ సమయంలో) విశ్వాసులు పరీక్షించబడ్డారు. మరియు దానితో వారు తీవ్రంగా కంపింపజేయబడ్డారు.

هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُونَ وَزُلْزِلُوا زِلْزَالًا شَدِيدًا ۝١١

---

7. చూడండి, 3:81, 42:13.
8. చూడండి, 5:109 మరియు 7:6.
9. ఈ సూరహ్ యొక్క 9-27 ఆయతులు కందక యుద్ధం ('గ'జ్వతుల్ అ'హ్'జాబ్) గురించి ఉన్నాయి. ఇంకా చూడండి, 3:124-125.
10. పైనుండి నజ్ద్, ఉత్తర తూర్పు నుండి వచ్చిన 'గ'త్ఫాన్, హవా'జిన్ మరియు ఇతర తెగల వారు; క్రింది నుండి ఖురైషులు; మరియు పడమర దిక్కునుండి ఇతర ముష్రికులు దాడి చేయటానికి వస్తారు.

وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ مَّا وَعَدَنَا اللَّهُ وَرَسُولُهُ إِلَّا غُرُورًا ﴿١٢﴾

12. మరియు ఆ సమయంలో, కపట విశ్వాసులు మరియు తమ హృదయాలలో రోగమున్నవారు: "అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు మాతో చేసిన వాగ్దానాలన్నీ బూటకాలు మాత్రమే!" అని అనసాగారు.[11]

وَإِذْ قَالَت طَّائِفَةٌ مِّنْهُمْ يَا أَهْلَ يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوا ۚ وَيَسْتَأْذِنُ فَرِيقٌ مِّنْهُمُ النَّبِيَّ يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ وَمَا هِيَ بِعَوْرَةٍ ۖ إِن يُرِيدُونَ إِلَّا فِرَارًا ﴿١٣﴾

13. అప్పుడు వారిలోని ఒక పక్షంవారు: "ఓ యస్'రిబ్[12] (మదీనా మునవ్వరా) ప్రజలారా! ఇక మీరు వీరిని (శత్రువులను) ఎదిరించలేరు. కనుక వెనుదిరగండి!" అని, అన్నారు. మరియు వారిలో మరొక వర్గం వారు, ప్రవక్తతో ఈ విధంగా పలుకుతూ (వెనుదిరిగి) పోవటానికి అనుమతి అడగసాగారు: "మా ఇండ్లు భద్రంగాలేవు."[13] కాని వాస్తవానికి అవి భద్రంగానే ఉండెను. వారు కేవలం అక్కడి నుండి పారిపోదలచారు.

وَلَوْ دُخِلَتْ عَلَيْهِم مِّنْ أَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ لَآتَوْهَا وَمَا تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾

14. ఒకవేళ నగరపు చుట్టుప్రక్కల నుండి శత్రువులు లోపలికి దూరి, వారిని విద్రోహ చర్యలకు పాల్పడమని పిలిస్తే, వారువెంటనే సమ్మతించేవారు, మరియు వారు దానికోసం ఏ మాత్రం ఆలస్యం చేసేవారు కాదు.

وَلَقَدْ كَانُوا عَاهَدُوا اللَّهَ مِن قَبْلُ لَا يُوَلُّونَ الْأَدْبَارَ ۚ وَكَانَ عَهْدُ اللَّهِ مَسْئُولًا ﴿١٥﴾

15. వాస్తవానికి వారు ఇంతకు ముందు, తాము వెన్ను చూపి పారిపోమని, అల్లాహ్‌తో వాగ్దానం చేసి ఉన్నారు. మరియు అల్లాహ్‌తో చేసిన వాగ్దానం గురించి తప్పక ప్రశ్నించటం జరుగుతుంది.

قُل لَّن يَنفَعَكُمُ الْفِرَارُ إِن فَرَرْتُم مِّنَ الْمَوْتِ أَوِ الْقَتْلِ وَإِذًا لَّا تُمَتَّعُونَ إِلَّا قَلِيلًا ﴿١٦﴾

16. వారితో ఇలా అను: "ఒకవేళ మీరు మరణంనుండి గానీ, లేదా హత్యనుండి గానీ, పారిపోదలచుకుంటే! ఆ పారిపోవటం మీకు ఏ మాత్రం లాభదాయకం కాదు. అప్పుడు మీరు

---

11. ఈ విధమైన సందేశం వచ్చిన వారు దాదాపు డెబ్బై మంది మునాఫిఖులు.

12. ఆ కాలంలో ఆ ప్రాంతమంతా యస్'రిబ్ అనే పేరుతో పిలువబడేది. ఆప్రాంతంలోనే మదీనా మునవ్వరా ఉంది.

13. అంటే ఒడంబడిక త్రెంపిన బనూ ఖురై'జా తెగవారు దక్షిణదిక్కునుండి దాడిచేస్తారేమోననే భయం.

కేవలం కొంతకాలం మాత్రమే సుఖ సంతోషాలు అనుభవిస్తారు!"

17. వారితో ఇంకా ఇలా అను: "ఒకవేళ అల్లాహ్ మీకు కీడు చేయదలిస్తే! లేదా కరుణించదలిస్తే! ఆయన నుండి మిమ్మల్ని తప్పించే వాడెవడు?" మరియు వారు అల్లాహ్‌ను వదలి ఇతరుణ్ణి ఎవడినీ సంరక్షకునిగా గానీ లేక సహాయకునిగా గానీ పొందలేరు. (7/8)

قُلْ مَنْ ذَا الَّذِي يَعْصِمُكُم مِّنَ اللَّهِ إِنْ أَرَادَ بِكُمْ سُوٓءًا أَوْ أَرَادَ بِكُمْ رَحْمَةً ۚ وَلَا يَجِدُونَ لَهُم مِّن دُونِ اللَّهِ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿١٧﴾

18. * వాస్తవానికి మీలో ఎవరుఇతరులను (యుద్ధంనుండి) ఆటంకపరుస్తూ ఉన్నారో మరియు తమ సోదరులతో: "మా వైపునకు రండి!" అని పలుకుతూ ఉన్నారో, అలాంటి వారందరి గురించి, అల్లాహ్‌కు బాగా తెలుసు. మరియు వారు మాత్రం యుద్ధంలో చాలా తక్కువగా పాల్గొనేవారు;

قَدْ يَعْلَمُ اللَّهُ الْمُعَوِّقِينَ مِنكُمْ وَالْقَائِلِينَ لِإِخْوَانِهِمْ هَلُمَّ إِلَيْنَا ۖ وَلَا يَأْتُونَ الْبَأْسَ إِلَّا قَلِيلًا ﴿١٨﴾

19. (మీకు తోడ్పడే విషయంలో), వారు పరమలోభులుగా ఉండేవారు. (ఓ ప్రవక్తా!) వారిపైకి ప్రమాదం వచ్చినపుడు వారు (నీ సహాయం కోరుతూ), మరణం ఆసన్నమైన వ్యక్తి కనుగ్రుడ్లు త్రిప్పే విధంగా నీ వైపుకు తిరిగి చూడటాన్ని, నీవు చూస్తావు. కాని ఆ ప్రమాదం తొలగిపోయిన వెంటనే, వారు లాభాలను పొందే ఉద్దేశంతో, కత్తెరవలే ఆడే నాలుకలతో మీతో బడాయీలు చెప్పుకుంటారు. అలాంటి వారు ఏ మాత్రం విశ్వసించలేదు. కావున, అల్లాహ్ వారి కర్మలను నిరర్థకం చేశాడు. మరియు ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.

أَشِحَّةً عَلَيْكُمْ ۖ فَإِذَا جَآءَ الْخَوْفُ رَأَيْتَهُمْ يَنظُرُونَ إِلَيْكَ تَدُورُ أَعْيُنُهُمْ كَالَّذِي يُغْشَىٰ عَلَيْهِ مِنَ الْمَوْتِ ۖ فَإِذَا ذَهَبَ الْخَوْفُ سَلَقُوكُم بِأَلْسِنَةٍ حِدَادٍ أَشِحَّةً عَلَى الْخَيْرِ ۚ أُولَٰٓئِكَ لَمْ يُؤْمِنُوا فَأَحْبَطَ اللَّهُ أَعْمَالَهُمْ ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرًا ﴿١٩﴾

20. దాడి చేసిన వర్గాలు ఇంకా వెళ్ళిపోలేదు అనే వారు భావిస్తున్నారు. ఒకవేళ ఆ వర్గాలు తిరిగి మళ్ళీ దాడిచేస్తే! ఎడారివాసులతో(బద్దూలతో)[14] కలిసినివసించి అక్కడినుండి మీ వృత్తాంతాలను తెలుసుకుంటే

يَحْسَبُونَ الْأَحْزَابَ لَمْ يَذْهَبُوا ۖ وَإِن يَأْتِ الْأَحْزَابُ يَوَدُّوا لَوْ أَنَّهُم بَادُونَ فِي الْأَعْرَابِ يَسْأَلُونَ عَنْ أَنبَآئِكُمْ ۖ وَلَوْ كَانُوا فِيكُم مَّا قَاتَلُوٓا إِلَّا قَلِيلًا ﴿٢٠﴾

14. ఈ పదానికి ఇంకా చూడండి,9:90, 97, 98, 99, 101,120, 48:11,16, 49:14.

బాగుండేది కదా! అని అనుకుంటారు. ఒకవేళ వారు మీతోపాటు ఉన్నా చాలా తక్కువగా యుద్ధంలో పాల్గొని ఉండేవారు.

لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن كَانَ يَرْجُوا اللَّهَ وَالْيَوْمَ الْآخِرَ وَذَكَرَ اللَّهَ كَثِيرًا ﴿٢١﴾

21. వాస్తవానికి, అల్లాహ్ యొక్క సందేశహరునిలో మీకు ఒక ఉత్తమమైన ఆదర్శం ఉంది, వారికొరకు ఎవరైతే అల్లాహ్ మరియు అంతిమదినాన్ని ఆశిస్తారో మరియు అల్లాహ్‌ను అత్యధికంగా స్మరిస్తారో!

وَلَمَّا رَأَى الْمُؤْمِنُونَ الْأَحْزَابَ قَالُوا هَٰذَا مَا وَعَدَنَا اللَّهُ وَرَسُولُهُ وَصَدَقَ اللَّهُ وَرَسُولُهُ ۚ وَمَا زَادَهُمْ إِلَّا إِيمَانًا وَتَسْلِيمًا ﴿٢٢﴾

22. మరియు విశ్వాసులు, దాడిచేసిన వర్గాలవారిని చూసినపుడు ఇలా పలికారు: "అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు మాకు వాగ్దానం చేసింది ఇదే! మరియు అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు సత్యం పలికారు." ఇది వారి విశ్వాసాన్ని మరియు అల్లాహ్ పట్ల వారి విధేయతను మరింత అధికమే చేసింది.

مِّنَ الْمُؤْمِنِينَ رِجَالٌ صَدَقُوا مَا عَاهَدُوا اللَّهَ عَلَيْهِ ۖ فَمِنْهُم مَّن قَضَىٰ نَحْبَهُ وَمِنْهُم مَّن يَنتَظِرُ ۖ وَمَا بَدَّلُوا تَبْدِيلًا ﴿٢٣﴾

23. విశ్వాసులలో అల్లాహ్‌కు తాము చేసిన ఒప్పందం నిజంచేసి చూపినవారు కూడా ఉన్నారు. వారిలో కొందరు తమ శపథాన్ని పూర్తిచేసుకున్న వారున్నారు, మరికొందరు దానిని పూర్తిచేసుకోవటానికి నిరీక్షిస్తున్నారు. మరియు వారు తమ వైఖరిని ఏ మాత్రం మార్చుకోలేదు.

لِّيَجْزِيَ اللَّهُ الصَّادِقِينَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ الْمُنَافِقِينَ إِن شَاءَ أَوْ يَتُوبَ عَلَيْهِمْ ۚ إِنَّ اللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا ﴿٢٤﴾

24. అల్లాహ్, సత్యవంతులకు వారి సత్యానికి ప్రతిఫలం నొసంగటానికి మరియు కపటవిశ్వాసులకు తానుకోరితే శిక్ష విధించటానికి లేదా వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించటానికి ఇలా చేశాడు.[15] నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَرَدَّ اللَّهُ الَّذِينَ كَفَرُوا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوا خَيْرًا ۚ وَكَفَى اللَّهُ الْمُؤْمِنِينَ الْقِتَالَ ۚ وَكَانَ اللَّهُ قَوِيًّا عَزِيزًا ﴿٢٥﴾

25. మరియు అల్లాహ్ అవిశ్వాసులను వారి క్రోధావేశంతోనే - వారికెలాంటి మేలు లభింప జేయకుండా - వెనుకకు మరలించాడు. యుద్ధ రంగంలో విశ్వాసులకు అల్లాహ్‌యే

---

15. చూడండి, 6:12.

(సహాయకునిగా) మిగిలాడు. వాస్తవంగా అల్లాహ్ మహాబలవంతుడు. సర్వశక్తిమంతుడు.

وَاَنْزَلَ الَّذِيْنَ ظَاهَرُوْهُمْ مِّنْ اَهْلِ الْكِتٰبِ مِنْ صَيَاصِيْهِمْ وَقَذَفَ فِيْ قُلُوْبِهِمُ الرُّعْبَ فَرِيْقًا تَقْتُلُوْنَ وَتَاْسِرُوْنَ فَرِيْقًا ﴿٢٦﴾

26. మరియు గ్రంథప్రజలలో నుండి వారికి (అవిశ్వాసులకు యుద్ధంలో) తోడ్పడిన వారిని ఆయన (అల్లాహ్) వారి కోటలనుండి క్రిందికి తీసుకువచ్చాడు.[16] మరియు వారి హృదయాలలో భీతిని ప్రవేశింపజేశాడు. వారిలో కొందరిని మీరు చంపుతున్నారు, మరికొందరిని ఖైదీలుగా చేసుకుంటున్నారు.

وَاَوْرَثَكُمْ اَرْضَهُمْ وَدِيَارَهُمْ وَاَمْوَالَهُمْ وَاَرْضًا لَّمْ تَطَـُٔوْهَا ۚ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرًا ﴿٢٧﴾

27. మరియు ఆయన (అల్లాహ్) వారి భూమికి, వారి ఇండ్లకు మరియు వారి ఆస్తులకు మిమ్మల్ని వారసులుగా చేశాడు. మరియు మీరు ఎన్నడూ అడుగుమోపని భూమికి గూడా, (మిమ్మల్ని వారసులుగా చేశాడు).[17] మరియు వాస్తవంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

يٰٓاَيُّهَا النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ اِنْ كُنْتُنَّ تُرِدْنَ الْحَيٰوةَ الدُّنْيَا وَزِيْنَتَهَا فَتَعَالَيْنَ اُمَتِّعْكُنَّ وَاُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيْلًا ﴿٢٨﴾

28. ఓ ప్రవక్తా! నీవు నీ భార్యలతో ఇలా అను: 'ఒకవేళ మీరు ప్రాపంచిక జీవితాన్ని మరియు దాని శోభను కోరుతున్నట్లైతే, రండి నేను మీకు తప్పక జీవనసామాగ్రినిచ్చి, మిమ్మల్ని మంచి పద్ధతిలో విడిచి పెడతాను.[18]

---

16. అంటే యూదులైన బనూ-ఖురై''జా తెగవారు. వారు మొదట శత్రువులకు సహాయపడమని మదీనా ముస్లింలతో ఒప్పందం చేసుకుంటారు. కాని మదీనా నగరం నుండి వెడలగొట్టబడిన బనూ-న'దీర్ తెగవారి మాటలు విని, తమ ఒడంబడికను త్రెంపి శత్రువులకు సహాయపడటానికి పూనుకుంటారు. అందుకే శత్రువులు పారిపోయింది చూసి వారు తమ కోటలలో దాక్కుంటారు. ముస్లింలు వారిని 25 రోజులు ముట్టడించి ఉంచుతారు. చివరకు వారు - తమ విశ్వాసఘాతానికి - శిక్షకు గురి అవుతారు.

17. కొందరు వ్యాఖ్యాతలు ఇది 6వ హిజ్రీలో జరిగిన 'ఖైబర్ విజయమని అభిప్రాయపడ్డారు. మరి కొందరు రోమ్ మరియు పర్షియాల విజయాలని! (ఫ'త్హ్ అల్-ఖదీర్).

18. ఈ విజయాల వల్ల ముస్లింలకు ధన సంపత్తులు దొరకడం వల్ల, వారు మొదటి కంటే ఎంతో అధికంగా సుఖవంతమైన జీవితంగడుపసాగారు. ఇది చూసి దైవప్రవక్త భార్యలు (ర'ది.'అన్హుమ్) కూడా ఆ సంపదలను తమకొరకు కోరారు. దానికి జవాబుగా ఈ ఆయత్ అవతరింపజేయబడింది. దీనితో అర్థమయ్యేదేమిటంటే, ఎన్నో సంపత్తులు ముస్లింలకు

وَإِنْ كُنْتُنَّ تُرِدْنَ اللَّهَ وَرَسُولَهُ وَالدَّارَ الْآخِرَةَ فَإِنَّ اللَّهَ أَعَدَّ لِلْمُحْسِنَاتِ مِنْكُنَّ أَجْرًا عَظِيمًا ﴿٢٩﴾

29. "కాని ఒకవేళ మీరు అల్లాహ్‌ను మరియు ఆయన సందేశహరుణ్ణి మరియు పరలోక గృహాన్ని కోరుతున్నట్లైతే, నిశ్చయంగా, అల్లాహ్ మీలో సజ్జనులైన వారికి గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు."

يَا نِسَاءَ النَّبِيِّ مَنْ يَأْتِ مِنْكُنَّ بِفَاحِشَةٍ مُبَيِّنَةٍ يُضَاعَفْ لَهَا الْعَذَابُ ضِعْفَيْنِ ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرًا ﴿٣٠﴾

30. ఓ ప్రవక్త స్త్రీలారా! మీలో ఎవరైనా స్పష్టంగా అనుచితమైన పనికి పాల్పడితే ఆమెకు రెట్టింపు శిక్ష విధించబడుతుంది.[19] మరియు వాస్తవంగా, ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం.

దొరికినా, దైవప్రవక్త ('స'అస) తన స్వంత వినియోగం కొరకు మొదటి వలెనే అతి తక్కువ జీవనోపాధిని ఉంచుకునే వారు. అంతా ముస్లింలకు పంచేవారు. దీని తరువాత ఉమ్మహాతుల్ మూమినీన్ (ర'ది.'అన్హుమ్)లు తమ పట్టు వదలుకున్నారు. ఆ కాలంలో దైవప్రవక్త ('స'అస) వివాహబంధంలో తొమ్మిది మంది భార్య (ర'ది.'అన్హుమ్)లు ఉన్నారు. ఐదుగురు ఖురైషులు 'ఆయిషహ్, 'హ'ఫ్సా, ఉమ్ము 'హబీబా, 'సౌదా, మరియు ఉమ్ము సల్మా (ర'ది.'అన్హుమ్) మరియు నలుగురు ఇతరులు: 'సఫియ్యా, మైమూనా, 'జైనబ్ మరియు జువేరియా (ర'ది.'అన్హుమ్).

19. అల్-ఫా'హిషహ్ అంటే ఖుర్ఆన్‌లో 'జినా' అంటే వ్యభిచారం, అనే అర్థంలో వాడబడింది. అల్ లేకుండా ఫా'హిషహ్ అని ఉంటే - ఇక్కడ ఉన్నట్లు - సభ్యతలేని పని, లేక అనుచితమైన పని అనే అర్థంలో వాడబడింది. పెద్దవారు చేసే చిన్నతప్పు కూడా పెద్దదే. కాబట్టి వారికి రెండింతలు శిక్ష ఉందని బోధింపబడింది.